


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :132 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 14 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :132 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 14 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nellore,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు..

## ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు చంద్రబాబు కుటుంబం కానుకలు

- సంక్రాంతి వేడుకల్లో నారా, నందమూరి కుటుంబాలు
- వివిధ పోటీలతో సందడిగా నారావారిపల్లె
- పోటీలను తిలకించిన చంద్రబాబు దంపతులు



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో నారా, నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు. మహిళలు వేసిన రంగవల్లులను చంద్రబాబు, భువనేశ్వరి, బ్రాహ్మణి, బాలకృష్ణ భార్య వసుంధర తదితరులు పరిశీలించారు.

ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ... అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి కానుకగా రూ. 10,116 చొప్పున ఇస్తున్నట్టు చెప్పారు. అందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆమె ఆకాంక్షించారు. మరోవైపు పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీలను కూడా చంద్రబాబు దంపతులు తిలకించారు.

## జపాన్ లో భారీ భూకంపం

### సునామీ వార్నింగ్



పెన్ పవర్ డెస్క్:జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్ పై 6.9 తీవ్రత నమోదు అయింది. భూకంపం ధాటికి నైరుతి జపాన్‌లోని క్యూషూ, కొచచి ప్రిఫెక్చర్ ప్రాంతం వణికి పోయింది. రోడ్లపై పెద్దపెద్ద పగుళ్లు ఏర్పడ్డాయి. భయంతో ప్రజలు పరుగులు పెట్టారు. మరోవైపు సునామీ వచ్చే ప్రమాదం ఉందని జపాన్ వాతావరణ శాఖ హెచ్చ రించింది.

వివరాలు 2లో..

## నారావారిపల్లెలో సంక్రాంతి పోటీల్లో పాల్గొన్న నారా దేవాన్ష్



- సొంతూరులో సంక్రాంతి వేడుకలు జరుపుకుంటున్న నారా ఫ్యామిలీ
- భోగి సందర్భంగా నారావారిపల్లెలో వివిధ పోటీలు
- గ్రామీణ ఆటలను ఆస్వాదించిన దేవాన్ష్

వివరాలు 2లో..

## సొంతూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు

- సంక్రాంతి జరుపుకునేందుకు స్వగ్రామానికి విచ్చేసిన చంద్రబాబు
- రూ.కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- విద్యుత్ సబ్ స్టేషన్ కు భూమి పూజ
- మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ
- మహిళా సంఘాలకు నిత్యావసరాల పంపిణీ కోసం ఈజీ మార్ట్ తో ఒప్పందం

వివరాలు 2లో..



## వైఎస్ బతికి ఉన్నా తెలంగాణ వచ్చేది

### కిరణ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




- రాష్ట్ర విభజనపై 2009లోనే నిర్ణయం
- తెలంగాణకు అనుకూలమంటూ అసెంబ్లీలో తీర్మానం పెట్టుమన్నది ఆయనే
- ఈ బిల్లు పెడితే ఎన్నికలో ఓడిపోతామని చెప్పాను
- తర్వాత ప్రణభ్ ముఖర్జీతో మాట్లాడి 'మేము తెలంగాణకు వ్యతిరేకం కాదు' అని మార్పించారు
- దురదృష్ట వశాత్తూ ఈ రాష్ట్రం విడిపోయింది
- మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యేదని ఉమ్మడి రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రిగా పనిచేసిన కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఆయన విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పాటుపై కాంగ్రెస్ పార్టీ 2009లోనే నిర్ణయం తీసుకుందని అన్నారు. 2009 ఎన్నికలకు ముందు తాను

వివరాలు 2లో..

## రాబోయేది బీసీ రాజ్యమే

- ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల బీసీ ఉద్యోగులు నష్టపోతున్నారని వ్యాఖ్య
- రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్
- దేశంలో బీసీ ఉద్యమం బలంగా ఉందన్న ఆర్. కృష్ణయ్య



పెన్ పవర్ డెస్క్:రాబోయేది బీసీ రాజ్యమేనని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ లెక్చరర్లు, బీసీ మేధావులు బలమైన ఉద్యమాన్ని చేపట్టాల న్నారు. ఈరోజు కాచిగూడలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

వివరాలు 2లో..



భాగ్యానిచ్చే భోగి, సరదా నిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలోకి కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

### సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. నేడు(మంగళవారం) సంక్రాంతి పండుగ సందర్భంగా పెన్ పవర్ కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 16.01.2025

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

- తొక్కిసలాట ఘటనలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్న బీఆర్ నాయుడు
- ఇప్పటి వరకు 31 మందికి చెక్కులు ఇచ్చామని వెల్లడి
- తప్పుడు కథనాలను ఎవరూ నమ్మవద్దని విన్నపం

పెన్ పవర్ డెస్క్: వైకుంఠ దర్శనాల కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ కౌంటర్ వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాటపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని... వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. కొందరు పనికట్టుకుని తనపై



వివరాలు 2లో..

## జమ్మూకశ్మీర్‌లో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

- టన్నెల్ లోపలకు వెళ్లి పరిశీలించిన ప్రధాని మోదీ
- కార్యక్రమంలో పాల్గొన్న లెఫ్టినెంట్ గవర్నర్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా, గడ్కరీ
- రూ.2,700 కోట్లతో జడ్ మోడ్ సొరంగం నిర్మాణం

వివరాలు 2లో..



## తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ప్రమాదం



- తిరుపతి నుంచి తిరుమల వెళుతున్న ఆర్టీసీ బస్సు
- హరిణి వనం దాటిన తర్వాత అదుపుతప్పి పిట్టగోడను ఢీకొట్టిన వైనం
- రోడ్డుపైనే నిలిచిపోయిన బస్సు... కిలోమీటరు మేర నిలిచిన ట్రాఫిక్
- పొక్లెయిన్ సాయంతో బస్సును తొలగించిన టీటీడీ సిబ్బంది

వివరాలు 2లో..

## ఏపీలో ఐపీఎస్ ల బదిలీలు

- ఐదుగురు ఐపీఎస్ లను బదిలీ చేసిన ఏపీ ప్రభుత్వం
- ప్రస్తుతం గ్రేహౌండ్స్ అస్సాల్ట్ కమాండర్లుగా పని చేస్తున్న ఐపీఎస్ లు
- తక్షణమే అమల్లోకి రానున్న ఉత్తర్వులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లో ఐదుగురు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. వీరిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఐదుగురు ఐపీఎస్ లు ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో అస్సాల్ట్ కమాండర్లుగా పని చేస్తున్నారు.

వివరాలు 2లో..




## మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దు



పెన్ పవర్ డెస్క్:ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని తెలంగాణ మంత్రి సీతక్క సూచించారు. ఈరోజు ఆమె ఆసిఫాబాద్ లో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటే అందరూ రోడ్డు భద్రతా

వివరాలు 2లో..

- రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలన్న సీతక్క
- బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడి
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్న మంత్రి

## వైసీపీ ఎందుకు ఖాళీ అవుతోందో జగన్ తెలుసుకోవాలి

- బెదిరించడం, కక్ష కట్టడం జగన్ నైజమన్న పార్థసారథి
- రోజా అన్నీ గాలి మాటలే మాట్లాడతారని విమర్శ
- కూటమి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేస్తోందన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎందుకు ఖాళీ అవుతోందో జగన్ తెలుసుకోవాలని అన్నారు. బెదిరించడం, కక్ష కట్టడం జగన్ నైజమని చెప్పారు. ఎన్నికల గురించి జగన్ వి పగటి కలలా లేక రాత్రి కలలా? అని ప్రశ్నించారు. సంక్రాంతి కేవలం కూటమి నేతలకే అని వైసీపీ నేతలు అంటున్నారని...

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

### ముక్కలైపోయిన ఇండియా కూటమి

ఇండియా కూటమి మూడునాళ్ల ముచ్చటే అని తేలిపోయింది. విభిన్న సిద్ధాంతాలు, అభిప్రాయాలు గల దాదాపు 24 పార్టీలు ఏకంకావడమే అరుదు. జెడి(యు) అధినేత నితీశ్ కుమార్ సూచనతో కేంద్రంలో బిజెపిని 2024 పార్లమెంటు ఎన్నికలలో ఓడించడమే లక్ష్యంగా కూటమి ఏర్పడింది. అనూహ్యంగా కాంగ్రెస్ కూటమిలో పెద్దన్నపాత్ర వహించాల్సి వచ్చింది. కూటమి కన్వీనర్‌గా నితీశ్ కుమార్‌ను ఎన్నుకోవాలన్న భావన అదిలోనే దెబ్బతింది. ఫైర్ బ్రాండ్‌గా పేరుపొందిన మమతా బెనర్జీ మొదటినుంచి ఇండియా కూటమిపట్ల పెద్దగా ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ పెత్తనం ఆమెకు అసలే ఇష్టం లేదు. ఇక కమ్యూనిస్టులు అంటే ఎప్పుడూ చుక్కెదురే.కూటమిలో లెఫ్ట్ పార్టీలతో సహ భాగస్వామిగా ఉండేందుకు విముఖత చూపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి చెందిన కీలక పార్టీలు కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆ?ప)కి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రె స్ ఏకాకిగా మారింది. తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌దీ పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్‌కు అండగా నిలవాలని నిర్ణయించాయి. ఢిల్లీలో ఆప్ పార్టీ బలంగా ఉందని శివసేన(యూబీటీ) ప్రకటించింది. ఈ పరిణామంతో అసలు ఇండియా కూటమి అస్తిత్వంలో ఉందా? లేదా? అన్న విషయం చర్చగా మారింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఈ కూటమి భేటీ ఒక్కటి కూడా జరగకపోవడం ఇక్కడ గమనార్హం. అయితే, ఢిల్లీలో కాంగ్రె?సకు ఆప్ ప్రత్యర్థి పార్టీయేనని, ఆ పార్టీతో తమకు ప్రాంతీయ స్థాయిలో అవగాహన లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, కేరళలో వామపక్షాల విషయంలో కూడా ఇదే వైఖరి ప్రదర్శిస్తున్నట్టు తెలిపాయి. పార్లమెంటులో ఇండియా కూటమి సభ్యులంతా ఏకతాటిపై నడుస్తున్నారని ఈ వర్గాలు చెప్పాయి. ఇండియా కూటమి సభ్యులు సంఘటితంగా వ్యవహరించినందువల్లే వక్ఫ్ బిల్లు, జమిలి ఎన్నికల బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాల్సి వచ్చిందని తెలిపాయి.ఇక బెంగాల్‌లో అసెంబ్లీ గానీ, పార్లమెంటు ఎన్నికలు గానీ ఏ ఎన్నికల్లో అయినా ఒంటరిపోరే తమ సిద్ధాంతంగా ఎంచుకున్నారు. కాంగ్రెస్‌కు 2 పార్లమెంటు స్థానాలు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. బెంగాల్‌లో 34 ఏళ్లు అధికారంలో ఉన్నా.. నానాటికీ దిగజారిపోయాయి వామపక్షాలు. బెంగాల్‌లో 48ఏళ్లుగా అధికారానికి దూరమై ఏ ఏటికాయేడు పతనమై.. ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ లతో కలిసినా కనీసం ఏ ఎన్నికలలోనూ విజయాన్ని అందుకోలేకపోయారు. పార్లమెంటు ఎన్నికల నాటికి కూటమిలో కీలక పార్టీలు బిజెపికి దీటుగా ఒకే ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలన్న లక్ష్యం మసక బారిపోయింది. ఆమ్‌ఆద్మీ పార్టీ కేజ్రీవాల్ పరిస్థితి మరోలా ఉంది. ఇష్టం లేకుండానే కూటమిలో చేరినట్లు కన్పించారు. లోక్‌సభ ఎన్నికల నాటికి ఢిల్లీలో పొత్తు.. పంజాబ్‌లో లేదు అన్నట్లు వ్యవహరించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ తీరు మరోలా ఉంది. కాంగ్రెస్‌తో ఉన్నట్లే ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆ పార్టీకి చెక్ పెట్టే ధోరణిలోనే వ్యవహరించారు.మధ్యప్రదేశ్‌లో కనీసం స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ సహకరించకపోవడంతో పూర్తిగా దూరమయ్యారు. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర ఓటమితో ఆ పార్టీపై ప్రతిపక్షాలలో ముఖ్యంగా కూటమి పార్టీలలో పూర్తిగా నమ్మకంపోయింది. కాంగ్రెస్‌కు దాదాపు అన్ని పార్టీలు దూరమయ్యాయి. జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ కలిసినా, మహబూబా ముఫ్తీ ఒంటరి పోరుకు సిద్ధమయ్యారు. వయో భారం, అనారోగ్యం కారణంగా నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ అంత చురుగ్గా రాజకీయాల్లో పాల్గొనడం లేదు. ఎన్‌సిపిను అజిత్ పవార్‌వర్గం చీల్చిన తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత శరద్ పవార్ ఇంటికే పరిమితమయ్యారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో ఇండియా కూటమి పూర్తిగా రద్దయి పోయినట్లయింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ రెండు టర్మ్‌లుగా అధికారంలో ఉంటోందిపదేళ్లుగా కాంగ్రెస్ ఒక అసెంబ్లీ స్థానం కూడా గెలవలేదు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బిజెపి, ఆమ్‌ఆద్మీ పార్టీకి డైరెక్ట్ ఫైట్‌గా కన్పిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైంది. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి రాకుండా చూడాలంటే.. ఆమ్‌ఆద్మీ పార్టీకి గంపగుత్తగా మద్దతు ఇవ్వాలని ఇండియా కూటమిలో కీలక పార్టీలు నిర్వహించాయి. దీంతో సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, శివసేన ఉద్ధవ్ పార్టీ ఆమ్‌ఆద్మీ పార్టీకే మద్దతుగా నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ఏకాకి అయింది. ఆ పార్టీకి ఆఖరుకు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా దూరమైంది. ఢిల్లీలో బీఎస్పీ, ఎంఐఎం సహా మరికొన్ని చిన్నపార్టీలు కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో కీలకమైన ఓటు బ్యాంకు చీలే అవకాశం ఉందని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. ముస్లిం ప్రభావిత నియోజకవర్గాలపై ఎంఐఎం దృష్టి పెట్టింది. ఇక, 70 నియోజకవర్గాల్లోనూ తమ అభ్యర్థులను బరిలో నిలిపేందుకు బీఎస్పీ ప్రయత్నిస్తోంది. అంతేకాదు.. ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల ముఖ్య నాయకులు రంగంలోకి దిగుతున్నారు. అదేవిధంగా భారతీయ లిబరల్ పార్టీ(బీఎల్పీ) కూడా 70 స్థానాల్లోనూ తన అభ్యర్థులను బరిలోకి దింపింది. ఆయా పార్టీలు స్థానిక, సామాజిక వర్గ సమస్యలతోపాటు అవినీతి, లంచాలు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకువెళు న్నాయి.ఇండియా కూటమి అన్నది కేవలం పార్లమెంటు ఎన్నికల కోసం ఏర్పడిందని ఆయన ప్రకటించారు కూడా. దీంతో ఇండియా కూటమి ముక్కచెక్కలైనట్లు స్పష్టమైంది. కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కలే? భవిష్యత్‌లో. ప్రతిపక్షాల ఐక్యత అసాధ్యమే అని తేలిపోయింది.

# సొంతూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంతూరు నారావారిపల్లెలో మకాం వేశారు. ఇవాళ ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.
స్వగ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సబ్ స్టేషన్ ను రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్నారు. మహిళా సంఘాలకు చౌకగా, నాణ్యమైన నిత్యావసరాల చేరవేతకు ఈజీ మార్ట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈజీ మార్ట్ ద్వారా ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న మహిళా సంఘాలకు నిత్యావసరాలు డోర్ డెలివరీ చేస్తారు.
తన పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నారావారిపల్లెలో మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లల ఐక్యూ పెరుగుదలకు కేర్ అండ్ గ్రో సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. తొలుత నారావారిపల్లె పరిధిలోని 8 అంగన్ వాడీ కేంద్రాల్లో ఐక్యూ పెరుగుదల విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని కూడా చంద్రబాబు ప్రారంభించారు.
ఇక, రూ.2 కోట్లతో రంగంపేటలో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ.1 కోటితో రంగంపేట జడ్పీ హైస్కూల్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. తన పర్యటన సందర్భంగా చంద్రబాబు పలువురి నుంచి వినతులు కూడా స్వీకరించారు.

## వైఎస్ బతికి ఉన్నా తెలంగాణ వచ్చేది

- మొదటి పేజీ తరువాయి
చీఫ్ విప్‌గా ఉన్నానని, ఆ సమంలో వైఎస్సార్ తనను పిలిచి తెలంగాణకు అనుకూలమంటూ తీర్మానం పెట్టాలని సూచించారు. ఇప్పుడు ఈ బిల్లు పెడితే రాష్ట్రంలో అధికారం కోల్పోతామని చెప్పానని అన్నారు. అది పై నుంచి వచ్చిన ఆర్డర్ అని, తప్పక పాటించాలని అన్నారని తెలిపారు.
ప్రణభ్ ముఖర్జీ పంపారని చెప్పారన్నారు. ఒక్క సారి ప్రణభ్ ముఖర్జీతో మాట్లాడాలని రిక్వెస్ట్ చేశానని చెప్పారు. ఈ మేరకు మాట్లాడి స్వల్ప మార్పు చేయించారని అన్నారు. 'తెలంగాణకు మేం వ్యతిరేకం కాదు' అని మార్పించారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకోలేకపోయారన్న అపప్రధ తనపై సరికాదని, వైఎస్ ఉన్నా అడ్డుకోలేకపోయేవారని అన్నారు. రాష్ట్ర విభజన జరగదనే తాము అనుకున్నామని.. దురదృష్టవశాత్తు రాష్ట్రం విడిపోయిందని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. వైఎస్ ఉన్నా విభజన ఆగేది కాదని చెప్పారు.

## వైసీపీ ఎందుకు ఖాళీ అవుతోందో జగన్ తెలుసుకోవాలి

- మొదటి పేజీ తరువాయి
సంక్రాంతి ఎవరికి అనేది అర్థం లేకుండా, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని పార్థసారథి విమర్శించారు. మాజీ మంత్రి రోజా అన్నీ గాలి మాటలు మాట్లాడతారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ. 5కే పేదల ఆకలి తీరుస్తున్నామని చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల భయాలను పోగొట్టామని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ నేతృత్వంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాలకు సిమెంట్ రోడ్లు వచ్చాయని చెప్పారు.
వైసీపీ పాలనలో రూ. 6,679 కోట్ల విదేశీ పెట్టుబడులు వస్తే... కూటమి ప్రభుత్వ పాలనలో 6 నెలల్లోనే రూ. 85 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్ద కంపెనీలు ముందుకు వస్తున్నాయని చెప్పారు. రూ. 65 వేల కోట్లతో సీబీజీ ప్లాంట్లు పెట్టడానికి అనుమతులు వచ్చాయని తెలిపారు. ఇక, నూజివీడులో గ్రావెల్ తవ్వకాలపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమాచార లోపంతో మాట్లాడి ఉంటారని చెప్పారు.

## మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దు

- మొదటి పేజీ తరువాయి
ప్రమాణాలను పాటించాలన్నారు. బైక్‌పై వెళ్లేవా రు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.పార్టీలకు వేలాది రూపాయలు ఖర్చు చేసే మనం హెల్మెట్ కోసం వెయ్యి రూపాయలు ఖర్చు చేయకపోవడం బాధాకరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు.
కాగా, మంత్రి సీతక్క ఆ తర్వాత ఆసిఫాబాద్ జిల్లాలోని జంకాపూర్‌లో
మోడల్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. అంగన్వాడీ చిన్నారులకు రంగురంగుల యూనిఫాంలు పంపిణీ చేసి, బాలామృతం తినిపించారు.

## తిరుమల రెండో ఘాట్ రోడ్డులో ప్రమాదం

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల రెండో ఘాట్ రోడ్డులో నేడు ప్రమాదం చోటు చేసుకుంది. తిరుపతి నుంచి తిరుమలకు వెళుతున్న ఆర్టీసీ బస్సు హరిణి వనం దాటిన తర్వాత అదుపుతప్పి ఘాట్ రోడ్డు పక్కన ఉన్న పిట్టగోడను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులోని పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.
బస్సు ప్రమాదంతో రెండో ఘాట్ రోడ్డుపై కిలోమీటరు వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన టిటీడీ అధికారులు... పొక్లెయిన్ సాయంతో బస్సును తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. కాగా, పిట్టగోడ బలంగా ఉండడంతో బస్సు రోడ్డుపైనే నిలబడిందని, లేకుంటే, పక్కనే ఉన్న భారీ లోయలో పడి పెను ప్రమాదం జరిగేదని భక్తులు భయాందోళనలు వ్యక్తం చేశారు.

## తెలుగు ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక లేఖను పోస్ట్ చేశారు.
"రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సంక్రాంతి. అటువంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి. ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తుంది. ఉపాధి కోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగవేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది. పల్లె సౌభాగ్యమే... దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు శుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని జనసేనాని పేర్కొన్నారు.

## రాబోయేది బీసీ రాజ్యమే

- మొదటి పేజీ తరువాయి
ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల బీసీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. దేశంలో బీసీ ఉద్యమం బలంగా ఉందన్నారు. ప్రస్తుతం గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం నడుస్తోందని తెలిపారు. బీసీ ఉద్యమాన్ని రాజకీయ నాయకులు నడిపించవద్దని... బీసీ మేధావులే దీనిని ముందుకు నడిపించాలన్నారు. బీసీ మేధావులు మరింత బలమైన ఉద్యమంగా మార్చాలన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ

**పెన్ పవర్ డెస్క్:**ప్రధాని నరేంద్రమోదీ ఈరోజు జమ్మూకశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లాలోని జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, సీఎం ఒమర్ అబ్దుల్లా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. శ్రీనగర్ –లేహ్ జాతీయ రహదారిపై సోన్ మార్గ్ ప్రాంతంలో రూ.2,700 కోట్లతో ఈ జడ్ మోడ్ సొరంగాన్ని నిర్మించారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. ఈ సొరంగం ఆరున్నర కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 2015లో ప్రారంభమైన దీని నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి.

## జపాన్ లో భారీ భూకంపం

- మొదటి పేజీ తరువాయి
జపాన్ కాలమానం ప్రకారం.. సోమవారం రాత్రి 9.19 గంటలకు భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి ద్వీపం క్యుషు, దాని సమీపంలోని కొచ్చి ప్రిఫెక్చర్‌లో ప్రకంపనలు సంభవించాయి. ఎంతమేరకు నష్టం జరిగిందనే వివరాలు తెలియాల్సి ఉంది. భూకంప కేంద్రం సముద్రంలో 48 కిలోమీటర్లు లోతులో కేంద్రీకృతం అయినట్లు సునామీ హెచ్చరికలు జారీ చేసింది జపాన్ వాతారణ శాఖ తెలిపింది.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి
అసత్య ఆరోపణలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకుని వార్తలు రాయాలని విన్నవించారు.తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. ఆ ఘటన చాలా దురదృష్టకరమని... భవిష్యత్తులో అలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారని... మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యులు మూడు బృందాలుగా వెళ్లి మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి చెక్కులు అందించారని బీఆర్ నాయుడు తెలిపారు. 31 మందికి చెక్కులు ఇవ్వడం జరిగిందని... మరో 20 మందికి చెక్కులు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారని వెల్లడించారు.

## ఏపీలో ఐపీఎస్ ల బదిలీలు

- మొదటి పేజీ తరువాయి
**బదిలీ అయిన ఐపీఎస్ అధికారులు వీరే:**
2021 బ్యాచ్ కు చెందిన నవజ్యోతి మిశ్రా – చింతపల్లి ఏఎస్పీగా బదిలీ
2022 బ్యాచ్ కు చెందిన మందా జావళి ఆల్ఫోన్స్ – నంద్యాల ఏఎస్పీగా బదిలీ
2022 బ్యాచ్ కు చెందిన మనోజ్ రామ్ నాథ్ హెగ్డే – రాజంపేట ఏఎస్పీగా బదిలీ
2022 బ్యాచ్ కు చెందిన దేవరాజ్ మనీశ్ – కాకినాడ ఏఎస్పీగా బదిలీ
2022 బ్యాచ్ కు చెందిన రోహిత్ కుమార్ చౌదరి – తాడిపత్రి ఏఎస్పీగా బదిలీ.

## నారావారిపల్లెలో సంక్రాంతి పోటీల్లో పాల్గొన్న నారా దేవాన్ష్

**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబు కుటుంబం తమ స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు జరుపుకుంటోంది. చంద్రబాబు, నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్, ఇతర బంధువులు నారావారిపల్లెలో సందడి చేస్తున్నారు. ఇవాళ భోగి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన పోటీల్లో నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్ కూడా పాల్గొన్నాడు. గోనె సంచిలో కాళ్లు ఉంచి... దుముకుతూ వెళ్లే ఆటలో దేవాన్ష్ పార్టిసిపేట్ చేశాడు. ఈ పోటీని దేవాన్ష్ ఎంతగానో ఆస్వాదించాడు. ఈ పోటీలను సీఎం చంద్రబాబు, ఇతర కుటుంబ సభ్యులు కూడా తిలకించారు. విజేతలకు వారు బహుమతులు అందించారు.

# కోనసీమ లో సంక్రాంతి సందడి

**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,13:**అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సంక్రాంతి సందడి ప్రారంభమైంది. దేశవిదేశాల నుండి తరలి వచ్చి సంక్రాంతిని తెలుగు ప్రజలు సెలబ్రేట్ చేసుకుంటున్నారు. మెట్రో కేమ్ అధినేత ఎన్.వి.రావు స్వగృహంలో సంక్రాంతి సందడి అంగరంగ వైభవంగా జరుగుతుంది. కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో తొలి రోజు భోగి వైభవం కనిపిస్తోంది. భోగి పండుగను కుటుంబ సమేతంగా కోనసీమ ప్రజలు ఆస్వాదిస్తున్నారు. పాత, చేదు అనుభవాలను మర్చిపోయి కొత్త ఆశలతో సంక్రాంతికి భోగి మంటలతో వెల్ కమ్ చెబుతున్నారు. బంధుమిత్రులంతా ఒక చోట చేరి భోగి మంటలతో సంక్రాంతిని ఆనందిస్తున్నారు.




# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


# రామచంద్రపురంలో సంక్రాంతి సంబరాలు





### సంబరాల్లో మంత్రి కుటుంబ సభ్యులు సందడి
### జోరుగా కోడిపందేలు-తరలివచ్చిన జనం

**కాజులూరు,పెన్‌పవర్,జనవరి13:**రామచంద్రపురం వీఎస్ఎం కళాశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.భోగి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహణ,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు,తిలకించేందుకు తరలివచ్చిన మహిళలు.సంక్రాంతి వేడుకలలో మంత్రి సుభాష్ కుటుంబ సభ్యులు సందడి చేశారు.కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగను జరుపుకుంటూ ప్రతి ఇంట భోగ భాగ్యాలు కలగాలంటూ మంత్రి సుభాష్ ఆకాంక్షించారు.సంక్రాంతి వెలుగులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వాసంశెట్టి సత్యం అన్నారు.అనంతరం మీడియా సభ్యులతో వాసంశెట్టి కుటుంబ సభ్యులు ముచ్చటించారు.మంత్రి చేసే సేవాకార్యక్రమాలను మీడియా మనవాతధృక్పథంతో ప్రోత్సహిస్తున్నందుకు వాసంశెట్టి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.భోగి పండగ ప్రజలు , కార్యకర్తల కుటుంబాల్లో కొత్త వెలుగులు రావాలని మంత్రి ఆకాంక్షించారు. నియోజకవర్గంలో కోడిపందేలు బరులు పెరగడంతో .. పందేలు చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు.కాజులూరు మండల పరిధిలోని పోలీసు వారి నిబంధనల మేరకు సాయంత్రం 5 గంటలకు కొన్ని బరులలో పందేలు నిర్వాహకులు పందాలు నిలిపివేశారు.వేకువ జామునే ప్రతి గ్రామంలో భోగి మంటలు వేసారు. రామచంద్రపురంలో ఈ ఏడాది కోడిపందాల నిర్వహణకు మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కూటమి నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# సాంప్రదాయ క్రీడా పోటీలను ప్రోత్సహించాలి...

### ఎమ్మెల్యే నల్లమిల్లి...





**అనపర్తి,పెన్ పవర్,జనవరి 13**

సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా ఉన్న సంక్రాంతి వంటి పండగలకు సాంప్రదాయ క్రీడా పోటీలను ప్రోత్సహించి ప్రజలలో పూర్వపు ఆనందాన్ని, సంతోషాలను గుర్తుచేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

కొంకుదురులో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను భోగి సందర్భంగా సోమవారం ఆయన ప్రారంభించారు.

కొంకుదురులో ఎన్డీఏ నాయకులు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి "కబడ్డీ పోటీలు " ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ పంటలు చేతికొచ్చిన తరువాత అతి పెద్ద పండుగ సంక్రాంతి కావడంతో ఆ నాలుగు రోజులు ఆటవిడుపుగా ఉండేందుకు అనాదిగా సాంప్రదాయ కళారూపాలు, క్రీడలను ఏర్పాటు చేసి ప్రజలు ఆనందోత్సవాలను పొందే వారన్నారు. అలనాటి వేడుకలను భావితరాలకు అందించేందుకు మనందరం కృషి చేయాలన్నారు. క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించిన ఆయన పురుషుల మహిళల జట్లకు సంబంధించిన క్రీడాకారులను పరిచయం చేసుకుని వాళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ఎన్ డి ఏ నాయకులు, కొంకుదురు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి సంబరాలు





**గంగవరం, పెన్ పవర్, జనవరి 13:**సంక్రాంతి వేడుకలు లో భాగంగా సోమవారం మండలంలో భోగి పండుగ ను ప్రజల ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు తెల్లవారుజామునే మేలుకొని భోగిమంటలతో సందడి చేసి తమకు భోగభాగ్యాలు కలగాలని అర్థించారు. కొన్ని గ్రామాల్లో యువతీ యువకులు సాంప్రదాయ నృత్యాలు, డాన్సులు ,ముగ్గుల పోటీలతో సందడి చేశారు. పలు గ్రామాల్లో చంటి పిల్లలకు భోగి పళ్ళు పోసి తమ బిడ్డకు మంచి ఆయుష జీవితం ఇవ్వాలని భగవంతుని ప్రార్థించారు .పాత గంగవరం వినాయకుని గుడి వద్ద గ్రామస్తులు భారీ ఎత్తున భోగి మంటలను ఏర్పాటు చేసి సాంప్రదాయ నృత్యాలు చేపట్టారు. అలాగే పెద్ద గార్లపాడు లో యువత ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. హిందూ సాంప్రదాయలను నేటి తరానికి తెలియజేయాలని ఉద్దేశంతో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.



# స్టేడియం ను తలపిస్తున్న కోడిపందాలబరి





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 13.**సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో కోడిపందాలు యధేచ్చగా నిర్వహించారు. పండుగ మొదటి రోజు భోగినాడు ప్రారంభమైన ఈ పందాలు కనుము వరకు మూడు రోజులు పాటు జరగనున్నాయి. ఈ పందెములు సందర్భంగా మండలంలోనివేళ్ళ చింతల గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన బరి స్టేడియం మాదిరిగా ఉంది. మధ్యలో జరిగే ఈ కోడిపందాలను అందరూ తిలకించే విధంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. అందరూ ప్రశాంతంగా కూర్చుని చూడడానికి వీలుగా ఆసనాలు ఏర్పాటు చేశారు. పందెములకు వచ్చేవారు కూర్చొని ప్రశాంతంగా చూసే విధంగా ఈ గ్యాలరీలను కిందిస్థాయి నుండి పై వరకు ఏర్పాటు చేశారు. అలాగే ప్రశాంతమైన వాతావరణంలో ఈ కోడి పందెములు జరగడానికి ప్రైవేటు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు నిర్వాహకులు. వీరు అనుమతిఉన్నవారిని మాత్రమే లోపలకి పంపిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కావల కాస్తున్నారు. కోడి పందెములపై ఆసక్తి కనపరిచేవారు హాయిగా చూడాలంటే వేళ్ళ చింతలగూడెం వెళ్లవలసిందే అన్న చందంగా ఇక్కడ బరులను ఏర్పాటు చేయడం పందెం రాయులకు ఆనందాన్ని కలిగిస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. అలాగే మండలంలోని చిట్యాల, వెంకటాయపాలెం, హుకుంపేట, దొండపూడి, కొవ్వూరు పాడు, గుడ్డి గూడెం, నందిగూడెం, జగన్నాధపురం, వాదాలకుంట, గోపాలపురం గ్రామాలలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీలు సందర్భంగా లక్షలాది రూపాయలు పందెం రూపంలో చేతులు మారుతున్నాయి.

# ప్రధాన రహదారి పనులు ప్రారంభం



**టీ నర్సాపురం, పెన్ పవర్, జనవరి 13:**

చింతలపూడి నుండి టీ నర్సాపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన టీ నర్సాపురం గ్రామస్తులు చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా, జనసేన నాయకులు పాలేటి సత్తిబాబు. వాహనదారుల పాలిట నరకప్రాయంగా మారిన చింతలపూడి టి నరసాపురం ప్రధాన రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించిన సందర్భంగా ప్రత్యేకంగా కృషిచేసిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ని భోగి పండుగ రోజున సోమవారం నాడు చింతలపూడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టి నరసాపురం గ్రామస్తులు ఆయన్ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సత్కరించి పూల మొక్కను బహూకరించారు,భోగి శుభాకాంక్షలు తెలిపారు. సమస్యల పట్ల స్పందించే ప్రజా ప్రతినిధి అని ఎమ్మెల్యే సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా టీ నర్సాపురానికి చెందిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ గుంతల మయంగా మారిన చింతలపూడి టీ నర్సాపురం ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని టీ నర్సాపురం మండల ప్రజల ప్రధాన సమస్య పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన పలు వేదికల ద్వారా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళామని ఎమ్మెల్యే కూడా ప్రత్యేక దృష్టి పెట్టి టీ నర్సాపురం రోడ్డు అభివృద్ధికి నిధుల మంజూరు నాయకులు పాలేటి సత్తిబాబు కార్యక్రమం సమన్వయకర్త సయ్యద్ గుమ్ షావలి తదితరులు పాల్గొన్నారు.

# ఫైనల్ లో విజేతలుగా నిలిచిన రెండు జట్లు





- రసవత్తంగా మూడవ రోజు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు
- పోటీలకు హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు కుటుంబం,పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ..
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే...

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 13:**సంక్రాంతి పండగను తలపించేలా సంక్రాంతి పండగకు ముందే అంబరాన్ని అంటేలా ఆత్రేయపురంలో నిర్వహించిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు మూడవ రోజు సోమ వారం రసవత్తరంగా సాగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు.సత్యానందరావు,సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ జెండా ఊపి సెమీ ఫైనల్ డ్రాగన్ పడవ పోటీలను ప్రారంభించారు.ఉత్కంఠ భరితంగా డ్రాగన్ పడవల పోటీలు జరిగిన డ్రాగన్ పడవల పోటీల సెమీ ఫైనల్స్ లో అద్భుతంగా ప్రతిభ కనబరిచి పల్నాడు పేంథర్స్, జంగారెడ్డిగూడెం జెయింట్స్, ఎన్టీఆర్ ఈగిల్స్ ఫైనల్ కు చేరుకున్నాయి.ఫైనల్ పోటీలలో నువ్వా నేనా అన్నట్టు పోటీలో నిలిచిన జంగారెడ్డిగూడెం, పల్నాడు పెంథర్స్ లలో విజేత ఎవరో తేల్చడం నిర్వాహకులకు కష్టతరం అయ్యింది.ఎమ్మెల్యే సత్యానందరావు సూచనల మేరకు కను రెప్ప పాటు తేడాలో పోటీలో విజేతలుగా నిలిచిన జంగారెడ్డిగూడెం జెయింట్స్,పల్నాడు పెంథర్స్ జట్లను మొదటి విజేతలుగా నిర్వాహకులు ప్రకటించారు.రెండవ స్థానం రద్దు చేయడంతో మూడవ స్థానాన్ని ఎన్టీఆర్ ఈగల్స్ జట్టు కైవసం చేసుకున్నారు.విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు రెండు జట్లకు చెరొక లక్ష రూపాయల నగదు బహుమతి, చెరొక ట్రోఫీలను , మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసారు.ఎన్టీఆర్ ఈగిల్స్ జుట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ.30 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు.
ముగ్గుల పోటీల విజేతలకు బిజెపి కొత్తపేట కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ బహుమతులు అందజేశారు. ఈ సంబరాలలో భాగంగా మొదటి రోజు జరిగిన రంగవల్లుల పోటీలలో రావులపాలెం గ్రామానికి చెందిన జి అమ్మాజీ మొదటి విజేతగా,ఈతకోట గ్రామానికి చెందిన కె సృజన రెండవ విజేతగా,రాజమహేంద్రవరానికి చెందిన టి ఆదిశ్రీ మూడవ విజేతగా నిలిచారు.
ఈ పోటీలను ఎమ్మెల్యే సత్యానందరావు కుటుంబ సభ్యులుతిలకించారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ముగింపు సభలో సత్యానందరావు ప్రసంగిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పూర్తి సహాయ సహకారాలు అందించిన కూటమి నాయకులకు,కార్యకర్తలకు,అన్ని శాఖల అధికారులకు,ఉద్యోగులకు,పాత్రికేయ మిత్రులకు,అన్ని శాఖల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ పోటీలు నూతనోత్సాహం నింపాయని ప్రతియేటా ఇంతకుమించి మరింత గొప్పగా ఈ పోటీలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రకటించారు.





# వేమన జయంతి సంబరాలు

- సి ఆర్ సి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**రావులపాలెం పెన్ పవర్ జనవరి 12:**రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్కులో సోమ వారం కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేమన జయంతి సంబరాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. సిఆర్సి అధ్యక్షులు కర్రీ నాగమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే బండారు ను స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.
అయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా భోగి నుండి ప్రారంభమై కనుము వరకు సాగి వేమన జయంతి వేడుకలు ఎంతో ఆహ్లాదకరంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని,ఆహ్లాదాన్ని ఇచ్చే రంగుల రాట్నం,జెంజ్ వీల్,పిల్లలకు వినోదాన్ని పంచే కార్యక్రమాలను బండారు ప్రారంభించారు.కార్యక్రమంలో ఆర్.రెడ్డి సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయరెడ్డి,చిలువూరి సతీష్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు,కంఠంశెట్టి శ్రీనివాస్, జక్కంపూడి వెంకటస్వామి, కాస సాగర్, సాధనల శ్రీను మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా గోదా రంగనాథుని కళ్యాణం





**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 13:**మండలంలోని వేళ్ళచింతలగూడెం గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి .సంక్రాంతి సంబరాల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు,మధురంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా మధు కృష్ణ సహకారంతో గ్రామస్తుల సమక్షంలో ఈ పండుగ జరుపుకుంటున్నారు.ఈ సందర్భంగా కోదండ రామాలయంలో గోదాదేవి రంగనాదుల కళ్యాణం సోమవారం ఉదయం అత్యంత వైభవంగా జరిగింది.స్వామివారికి అభిషేకాలు,పుణ్య ఆవాచనం,గణపతి పూజ వంటివి సుమారు 20 మంది దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు.సాయంత్రం జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తుల పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## జగ్గంపేటలో ఘనంగా భోగి పండుగ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 13:** జగ్గంపేటలో సోమవారం ఘనంగా భోగి పండుగ నిర్వహించారు. భారతీయ ధర్మ పరిషద్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో 170 అడుగుల భోగి పిడకలతో తయారుచేసిన భారీ దండను భోగిమంటలో వేశారు. ఈ 170 అడుగుల పిడకల దండ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిని స్థానికులతో కలిసి భోగిమంటలో వేశారు.

# భోగభాగ్యాలిచ్చే భోగి పండుగ





**ఉత్సాహ బరితంగా భోగి పండుగ**

**భోగి మంటలు వద్ద సందడి చేసిన యువత**



**కొత్తపేట,పెన్ పవర్, జనవరి13:**సంక్రాంతి ముందు రోజు వచ్చే భోగి పండుగను సోమవారం నియోజకవర్గంలోని ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకు న్నారు.గ్రామ కూడళ్లలో భోగిమంటలు వేయగా చిన్నారులు ఆ మంటల వద్ద సందడి చేశారు.సుదీర దూరాల నుండి వచ్చిన యువత కేరింతల కొడుతూ ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకుంటూ ఆనందాలను పంచుకున్నారు, గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత బిజీ జీవితంలో కష్టాలను గురించి ఒకరినొకరు చర్చించుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. భోగి మంటల్లో భోగి పిడకలు వేసిన చిన్నారులకు మిఠాయిలు పంచారు.వేకువజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేసి మంటల్లో ఆవు పేడతో చేసిన భోగి పిడకలు వేశారు.భోగి మంటల్లో భోగి పిడకలు వేసిన చిన్నారులకు మిఠాయిలు పంచారు.చిన్నారులు కొత్త దుస్తులు ధరించి భోగి పిడకల దండలతో భోగి మంటల చుట్టూ ప్రదక్షిణం చేస్తున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# రాజంపాలెంలో ముగ్గుల పోటీలు.



**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 13 :** మండలంలోని రాజంపాలెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ప్రతి ఏట సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రామాలయం వద్ద ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ ప్రముఖులు నందమూరి సత్యనారాయణ తెలిపారు. హిందువులు జరుపుకునే పండగల్లో సంక్రాంతి పెద్ద పండుగ కావడంతో దేశ విదేశాల నుండి బంధువులు స్నేహితులు కుటుంబీకులు తమ స్వగ్రామానికి వచ్చి పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో భాగంగానే సుదూర ప్రాంతాల నుండి వచ్చిన తమ గ్రామ ఆడపడుచులు, స్థానికంగా ఉండే మహిళలు ఈ రంగవల్లుల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. పోటీల్లో విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహ బహుమతులు సైతం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోయిలమూడి భాస్కరరావు, కాకర్ల సూర్య ప్రకాష్, గారపాటి చక్రవర్తి, గడ కార్తిక్, మమత, వనిత, ప్రియాంక, శ్రీదేవి వెంకటేశ్వరరావు, పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించారు.గ్రామస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో ఎంతో ఉల్లాసాన్ని ఇచ్చాయన్నారు.

# గోదాదేవి కళ్యాణ మహోత్సవం

గోదాదేవి రంగనాథుల కు కళ్యాణపట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బండారుసత్యానంద రావు దంపతులు.





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 13:** మండలంలోని వాడపల్లిగ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం వైభవంగా గోదాదేవి అమ్మవారు రంగనాథుల స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని సాంప్రదాయ బద్ధంగా ప్రభుత్వం తరుపున కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు.గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవం అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వామి వారిని గోదాదేవి అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని కోరుకున్నట్లు బండారు సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ చక్రధర్ రావు, కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),కాయల జగన్నాథం,కంఠంశెట్టి శ్రీనివాస్, ఎపుగంటి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆనందంగా జరుపుకొని భోగి పండుగ





**భోగి. భోగ భాగ్యలను ఇచ్చే భోగి పండుగ**

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 13:**హిందువులు జరుపుకునే పండుగల్లో అతి పెద్ద పండగ సంక్రాంతి. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో త్రిమూర్తునగరంలో చిన్నారులు ఏర్పాటు చేసిన భోగిపంట వేడుకలు ఘనంగా జరిగాయి.సోమవారం తెల్లవారుజామున రోడ్డు నాలుగు విధుల కూడలి భోగి మంటను వేస్తారు. గోవు పేడతో చేసిన పిడకలను దండలుగా గుచ్చి చిన్నారుల తల దిష్టి తీసి భోగి మంటల్లో వేస్తారు.

నెల రోజుల ముందు నుంచే పల్లెలలో ఎక్కడ చూసినా ఆనందం, సంతోషం వెల్లువిరుస్తుంటుంది. ఈ పండగను కొందరు మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమగా మూడు రోజులు జరుపుకుంటారు. మరికొందరు నాలుగవ రోజును ముక్కనుమ రోజులు జరుపుకుంటారు. సూర్యుడు దక్షిణాయనంలో ఉండే చివరి రోజు భోగి. భోగ భాగ్యలను ఇచ్చే భోగి పండగ ప్రత్యేకత తెలుసుకుందాం.

ఈ ఏడాది భోగి పండగ పుష్య మాసం పౌర్ణమి తిధి..సోమవారం.. ఆరుద్ర నక్షత్రం కలిసి వచ్చాయి. ఈ అద్భుతమైన కలయిక దాదాపు 110 సంవత్సరాల తర్వాత జరిగింది. దీంతో ఈ ఏడాది చేసుకునే భోగి పండగ వెరీ వెరీ స్పెషల్ గా నిలవనునది.

ఈ ఏడాది భోగి పండగ పుష్య మాసం పౌర్ణమి తిధి..సోమవారం.. ఆరుద్ర నక్షత్రం కలిసి వచ్చాయి. కనుక ఈ రోజుని శివ ముక్కోటి అంటారు. ఈ అద్భుతమైన కలయిక దాదాపు 110 సంవత్సరాల తర్వాత జరిగింది. దీంతో ఈ ఏడాది చేసుకునే భోగి పండగ వెరీ వెరీ స్పెషల్ గా నిలవనునది.

భోగి రోజు తెల్లవారు జామునే కుటుంబ సభ్యులు అభ్యంగ స్నానం చేసి కొత్త బట్టలు ధరించి భోగి మంటను వేస్తారు. హెూమాన్ని ఎంత పవిత్రంగా రాజేస్తామో భోగిమంటను అంతే పవిత్రంగా కర్పూరం, ఆవు నెయ్యిని జోడించి రగిలిస్తారు. ఆవునెయ్యితో ఏర్పడే మంట నుంచి వచ్చే వాయువులో ఔషధగుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది.భోగిమంటల్లో వేసే వస్తువుల విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకప్పుడు భోగిమంటల్లో చెట్టు బెరడులు, పాత కలప వేసేవారు. పిల్లలు ఆవు పేడతో చేసిన పిడకలను భోగి దండలుగా గుచ్చి ఈ భోగి మంటల్లో వేస్తారు.

భోగిమంటల్లో వేసే వస్తువుల విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. ఒకప్పుడు భోగిమంటల్లో చెట్టు బెరడులు, పాత కలప వేసేవారు. పిల్లలు ఆవు పేడతో చేసిన పిడకలను భోగి దండలుగా గుచ్చి ఈ భోగి మంటల్లో వేస్తారు. %శ్రీ

%మన పూర్వీకులలాగా పిడకలు, చెట్టు బెరడులు, ఆవునెయ్యి ఉపయోగించి భోగిమంటలు వేయలేకపోవచ్చు. కనీసం తాటి ఆకులు, పాత కలప, ఎండిన కొమ్మలు వంటి సహజమైన పదార్థాలతో భోగిమంటలు వేసుకోవాలని సూచిస్తున్నారు.

మన పూర్వీకులలాగా పిడకలు, చెట్టు బెరడులు, ఆవునెయ్యి ఉపయోగించి భోగిమంటలు వేయలేకపోవచ్చు. కనీసం తాటి ఆకులు, పాత కలప, ఎండిన కొమ్మలు వంటి సహజమైన పదార్థాలతో భోగిమంటలు వేసుకోవాలని సూచిస్తున్నారు.

భోగి పండగ సమయానికి చలి వల్ల క్రిమికీటకాలు ప్రబలే అవకాశం ఉంది. భోగిమంటలు వాతావరణంలో వెచ్చదనాన్ని నింపుతాయి. అంతేకాదు పంట కోతలు పూర్తవడంతో పొలాల నుంచి క్రిమి కీటగాదులు ఇళ్ల వైపు వస్తాయి. ఇవి ఇంట్లోకి రాకుండా భోగిమంటలు ఉపయోగపడతాయి.

భోగి పండగ సమయానికి చలి వల్ల క్రిమికీటకాలు ప్రబలే అవకాశం ఉంది. భోగిమంటలు వాతావరణంలో వెచ్చదనాన్ని నింపుతాయి. అంతేకాదు పంట కోతలు పూర్తవడంతో పొలాల నుంచి క్రిమి కీటగాదులు ఇళ్ల వైపు వస్తాయి. ఇవి ఇంట్లోకి రాకుండా భోగిమంటలు ఉపయోగపడతాయి.

అంతేకాదు సంక్రాంతి నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోకి అడుగు పెడతాడు. క్రమంగా వాతావరణంలో ఎండ వేడి పెరుగుతుంది. ఈ మార్పుని తట్టుకోలేక శరీరం ఇబ్బంది పడుతుంది. అప్పుడు జీర్ణసంబంధమైన సమస్యలు ఏర్పడవచ్చు. అయితే ముందు రోజు అంటే భోగి రోజున ఇలా మంటలు వేయడం వలన వాతారణంలో రానున్న మార్పుకి శరీరాన్ని రెడీ చేసినట్లు అవుతుంది.

అంతేకాదు సంక్రాంతి నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోకి అడుగు పెడతాడు. క్రమంగా వాతావరణంలో ఎండ వేడి పెరుగుతుంది. ఈ మార్పుని తట్టుకోలేక శరీరం ఇబ్బంది పడుతుంది. అప్పుడు జీర్ణసంబంధమైన సమస్యలు ఏర్పడవచ్చు. అయితే ముందు రోజు అంటే భోగి రోజున ఇలా మంటలు వేయడం వలన వాతారణంలో రానున్న మార్పుకి శరీరాన్ని రెడీ చేసినట్లు అవుతుంది.

భగ' అనే పదం నుంచి భోగి' అన్న మాట పుట్టిందని చెబుతారు. భగ అంటే మంటలు లేదా వేడిని పుట్టించడం అని అర్థం. దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతిచేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అని నమ్మకం.

భగ' అనే పదం నుంచి భోగి' అన్న మాట పుట్టిందని చెబుతారు. భగ అంటే మంటలు లేదా వేడిని పుట్టించడం అని అర్థం. దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతిచేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అని నమ్మకం.

## భోగభాగ్యాలిచ్చే భోగి పండుగ

- ఉత్సాహ భరితంగా భోగి పండుగ
- భోగి మంటలు వద్ద సందడి చేసిన యువత





**కొత్తపేట,పెన్ పవర్, జనవరి13:**సంక్రాంతి ముందు రోజు వచ్చే భోగి పండుగను సోమవారం నియోజకవర్గంలోని ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకు న్నారు. ఈ నేపథ్యంలో బిళ్లకుర్రు గ్రామంలో కముజువారిపాలెంలో గ్రామ నాలుగు వీదుల కూడళ్లలో భోగిమంటలు వేయగా చిన్నారులు ఆ మంటల వద్ద సందడి చేశారు.సుదీర దూరాల నుండి వచ్చిన యువత కేరింతల కొడుతూ ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకుంటూ ఆనందాలను పంచుకున్నారు, గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత బిజీ జీవితంలో కష్టాలను గురించి ఒకరినొకరు చర్చించుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి ఒకరికొకరు భోగి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. భోగి మంటల్లో భోగి పిడకలు వేసిన చిన్నారులకు మిఠాయిలు పంచారు.వేకువజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేసి మంటల్లో ఆవు పేడతో చేసిన భోగి పిడకలు వేశారు.భోగి మంటల్లో భోగి పిడకలు వేసిన చిన్నారులకు మిఠాయిలు పంచారు.చిన్నారులు కొత్త దుస్తులు ధరించి భోగి పిడకల దండలతో భోగి మంటల చుట్టూ ప్రదక్షిణం చేస్తున్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 13:**గజ్జరంలో ఆదివారం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు, శానిటేషన్ కిట్లు అందజేసిన గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ గ్రామాన్ని ఆహ్లాదకరంగా, ప్రజలను ఆరోగ్య వంతులగా ఉంచుటలో పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ, ప్రజలు రోగాల బారిన పడకుండా సంరక్షిస్తున్న మీరే నిజమైన సమాజ శ్రేయస్సుకు పాటు పాటుపడుతున్నారని వారి సేవలను సర్పంచ్ గండి రాంబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటుగా పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ శేషు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మణికుమార్, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు వెంకట్రావు, ఏడుకొండలు, మోహన్ తదితరులను సన్మానించి పండగ పూట వారి కళ్లలో ఆనందాన్ని నింపారు.

## సన్ లైట్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 13:**అన్నదేవరపేటలోని సన్ లైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరెస్పాండెంట్ సిద్దు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల ముగ్గులు, భోగి మంటతో స్కూల్ ఆవరణం కలకల లాడింది. విద్యార్థినులు వేసిన రంగ వల్లులు అందరిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సిద్దు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యతో ఆటపాటలు, అన్ని ముఖ్యమైన పండుగల సంబరాలు స్కూల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వీటి వల్ల పిల్లలు ఉత్సాహంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు.

**కె గంగవరం పెన్ పవర్ జనవరి13:**మండలంలో అన్ని గ్రామాల్లో భోగి పండుగను గ్రామీణ ప్రజలు ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల్లో ఉండే వారు తమ స్వగ్రామాలకు తరలి వచ్చి సందడి చేశారు. గ్రామీణ ముఖ్య కూడళ్లలో భోగిమంటలు వేసి పురాతన సంప్రదాయాలు ఆచరించారు. చిన్నారులు భోగి పిడకల దండలను భోగి మంటల్లో వేశారు. నూతన వస్త్రాలు ధరించి బంధుమిత్రులతో ఆనందంగా గడిపారు. కొన్ని చోట్ల డాన్స్ బేబీ డాన్స్ లతో సరదాగా గడిపారు.కోడిపందాలు, గుండాటలు యువత సంక్రాంతి సంబరాలు ఘనంగా చేసుకున్నారు.



## వీరుళ్ళమ్మ జాతరకు సర్వం సిద్ధం..





**అనపర్తి,పెన్ పవర్,జనవరి 13:** నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో సంక్రాంతి నాలుగు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరిగే వీరుళ్ళమ్మ అమ్మవారి జాతరకు సంబంధించి కమిటీ పెద్దలు అన్ని ఏర్పాట్లు చేశారు. పండగ రోజున నిర్వహించే జాగారం మహెూత్సవానికి భారీ సెట్టింగ్లతో లైటింగ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది దర్శనానికి వచ్చిపోయే భక్తుల కు ఏ ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేశామని కమిటీ గౌరవ అధ్యక్షులు సత్తి వెంకటరామరెడ్డి తెలిపారు.










## సంక్రాంతి సంబరాలకు సతీసమేతంగా హాజరైన పంతం

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 13 :**భోగి పండుగ సందర్భంగా కాకినాడ రూరల్ లో గల బోటు క్లబ్ పార్క్ లో క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ ,వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలకు ముఖ్యఅతిధులుగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, సతీ సమేతంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ భోగి సందర్భంగా బాల్యమిత్రులందరిని కలుసుకోవడం చాలా ఆనందం గా ఉంది అని అన్నారు. తన మిత్రులందరితో కలిసి చిన్ననాటి సంక్రాంతి వేడుకలను నాటి తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖశాంతులతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



అందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేసారు.

## కోట్లాది రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి-ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 13:**కోట్లాది రూపాయలు హెచ్చించి నియోజకవర్గంలోని గోపాలపురం, ద్వారకాతిరుమల,నల్లజర్ల, దేవరపల్లి మండలాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని "ఇది కదా నిజమైన సంక్రాంతి పండుగ" అనే ఫ్లెక్సీలను నియోజకవర్గంలోని అన్నిచోట్ల ఏర్పాటు చేశారు. వీటి విషయమై ఎమ్మెల్యే సోమవారం వేళ్ళచింతల గూడెం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆరు నెలల పాలన వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పల్లె పండుగ పేరుతో 50 కోట్ల రూపాయలు,సామాజిక భద్రత పేరుతో పింఛన్ల రూపంలో 130 కోట్లు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సీఎం ఆర్ఎఫ్ పథకం కింద రెండు కోట్ల రూపాయలు గ్రామ స్వరాజ్యం పేరుతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు, రైతే రాజు పేరుతో గత ప్రభుత్వ ధాన్యం కొనుగోలు బాకీలు చెల్లింపు, వివిధ పథకాలకి సూక్ష్మ సేద్య పథకాల కింద అలాగే ఆయిల్ ఫామ్ రైతులకు 130 కోట్ల రూపాయలు అందజేసినట్లు ఎమ్మెల్యే వెంకట్రాజు తెలిపారు. ఈ వివరాలు ప్రతి చోట అందరికీ అర్థమై అవగాహన కలిగే విధంగా ఏర్పాటు చేసామన్నారు.ఈ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల సహకారంతో అందించడం జరిగింది అని అన్నారు.అలాగే నియోజకవర్గాన్ని ఆంధ్రలోనే అగ్రగామిక నిలుపుతామన్నారు.

# ప్రజలపై విద్యుత్ ట్రూ అప్ చార్జీల భారాలు రద్దు చేయాలి

- సిపిఎం డిమాండ్
- విద్యుత్ బిల్లులు భోగి మంటలో వేసి నిరసన

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 13 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై ట్రూ అప్ చార్జీలు ఇతర రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ 37 వ డివిజన్ సుందరయ్య భవన్ వీధిలో విద్యుత్ బిల్లులు భోగి మంటలో వేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ, నగర కమిటీ సీనియర్ నాయకులు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అవలంభించిన విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అమలు చేస్తుందన్నారు. అదానీ తో జగన్ కుదుర్చుకున్న ఒప్పందాలు చంద్రబాబు అమలు చేయడం వల్లనే స్మార్ట్ మీటర్లు రంగంలోకి వచ్చాయన్నారు. రాష్ట్రంలో అనేక మంది సామాన్యులు సరైన ఉపాధి లేక, కనీస వేతనాలు అందక, ధరలు విపరీతంగా పెరగడం వల్ల కుటుంబ పోషణకు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజల అత్యవసరాన్ని అవకాశంగా తీసుకుని ట్రూప్ చార్జీలు ఇతర రూపాల్లో విద్యుత్ భారాలు మోపడం తగదన్నారు. 2000 సంవత్సరంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలు, ఆ సమయంలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజలు సాగించిన ఉద్యమం గుర్తుంచుకుని పాలన సాగించాలన్నారు.



ప్రజలపై వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ భారాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. విద్యుత్ బిల్లులను భోగి మంటలో వేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి. బేబీరాణి తో పాటు నగర కన్వీనర్ పలివెల వీరబాబు, కమిటీ సభ్యురాలు కె. నాగజ్యోతి, చంద్రమళ్ళ పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకటరమణ, జి. భూలక్ష్మి, గౌరి, లోవ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో సంక్రాంతిఆటల పోటీలు



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 13 :**కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామం హైస్కూల్ వీధిలో టీడీపీ ఆధ్వర్యంలో 3వ సంవత్సరం సంక్రాతి ఆటల పోటిలు ఘనంగా జరిగాయి.సోమవారం ఈ పోటీల ముగింపు ఉత్సవాలకి ముఖ్య అతిధులుగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా సాంప్రదాయక ఆటల పోటీలను నిర్వహించడం శుభ పరిణామం అని ఈ పోటీలు నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు సంక్రాంతి సరదాల పండుగ అని ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ సంవత్సరానికి ఒకసారి కలుసుకొని పిల్లాపాపలతో సంతోషంగా గడపడం జరుగుతుందని ఇటువంటి పండుగను సాంప్రదాయాన్ని సంస్కృతిని కాపాడవలసిన బాధ్యత పౌరులుగా ప్రతి ఒకరిపై నా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ప్రజలందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు. పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం భాజపా జనసేన కూటమి ప్రభుత్వ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

పాల్గొన్న స్థానిక నాయకులు



**కాకినాడ.పెన్ పవర్ జనవరి 13 :**దేశవ్యాప్తంగా ప్రతియేడాది జనవరి మాసంలో నిర్వహించే రోడ్ భద్రతా వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రతి పౌరుడు సామాజిక అవగాహన కలిగి ఉండాలని,
ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్‌ను,కారు నడిపేవారు సీటు బెల్ట్‌ను ధరించుకోవడం తమ విధిగా భావించాలని, ప్రభుత్వాలు విధించిన ట్రాఫిక్ ఆంక్షలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం సమంజసంకాదని, ఓవర్ లోడ్లు ప్రమాదాలకు ప్రదాన కారణమని అతివేగంతో ప్రయాణాలు బాధిత కుటుంబాలకు తీరనిలోటుగా భావించాలని
"మనకేదైనా అయితే ఎక్కువగా నష్టపోయేది మన కుటుంబాలే" అంటూ రోడ్డు ప్రమాధాలపై, నివారణాచర్యలపై సామాజిక భాధ్యతగా"సానా సతీష్ బాబు ఫౌండేషన్ వారి%ళి%ఎస్.ఎల్.బి.ఎఫ్%రి% నేతృత్వంలో క్యాంపుకార్యాలయం, కాకినాడ వేదికగా సీనియర్ నాయకులు,ఆత్మీయులు, శ్రేయోభిలాషులనడుమ 'సామాజిక అవగాహనా బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు,ఆత్మీయులు
అరిగెల శ్రీనివాస్%ళి%బున్ని%రి% ,గుత్తుల రమణ,దుర్గాప్రసాద్,దశరథ్,
అంకంరెడ్డి రామానాయుడు సంగడి వీరబాబు,చలపతి,
వంశీ,యూత్ నాయకులు తేజ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటలలో విద్యుత్ బిల్లులు దహనం



**వై రామవరం,పెన్ పవర్ ఆగస్టు 13**: సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ బిల్లులు తగ్గించాలని భోగి మంటలలో విద్యుత్ బిల్లులు దహన చేసిన కార్యక్రమం సోమవారం జరిగిందని సిపిఎం మండల అధ్యక్షుడు కే శాంతి రాజు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీల పేరుతో 16 వేల కోట్ల రూపాయలు భారాలను వేయాలి అని సిద్ధపడిందని సిపిఎం ఆరోపిస్తుందని తెలిపారు. 2025u 26 సంవత్సరాల సంబంధించి విద్యుత్తు టా ర్ఫిలను పెంచే ఆలోచన చేసి విద్యుత్ చార్జీలను పెంచాలని విద్యుత్ పంపిన సంస్థలకు సర్కులర్ ఇచ్చిన నేపథ్యంలో మెసేజ్ చార్జీలు పంపుతామని విరమించుకోవాలని, గతంలో ఉన్న విద్యుత్ టారిఫ్ లనే కొనసాగించాలని లోపాయి కారంగా అదా నితో 1750 కోట్లు కమిషన్ తీసుకొని సోలార్ విద్యుత్ ఒప్పందాలను కుదుర్చుకున్న దానిని రద్దు చేయాలని, విద్యుత్ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడాలని, మండలంలో విద్యుత్తు లేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి కే శాంతరాజు పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలకి ప్రభుత్వం చెల్లించవలసిన 43 వేల కోట్లు చెల్లించి విద్యుత్ సంస్థలు న్యాయం చేయాలని విద్యుత్ చార్జీలు పెంపుటను విరమించుకోవాలని విద్యుత్ వినియోగదారులపై వేసే భారాలను తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జి మల్లికార్జునరావు పి లక్ష్మణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొమరిపాలెం లో భారీ భోగిమంట...





**అనపర్తి,పెన్ పవర్,జనవరి 13:**
తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరపాలెంలో సంక్రాంతికి బహుశా రాష్ట్రంలోని అతి పెద్ద భోగి మంటగా ఖ్యాతికి ఎక్కింది. 40 గల విస్తీర్ణం 20 అడుగుల ఎత్తుతో దుంగల పేర్పుతో గత 70 సంవత్సరాలుగా మూడు తరాల నుండి ఆనవాయితీగా వస్తున్న ఈ భోగి సంబరం 40 టన్నుల కలపన ఉపయోగించి సుందరంగా తీర్చిన భోగిమంటకు ప్రతి సంవత్సరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా హారతితో భోగిమంటను జ్వలింప చేశారు. అనాదిగా ద్వారంపూడి వెంకటరెడ్డి (డివిఆర్) కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తారు. గ్రామంలో ప్రతి ఒక్కరు బాబు పాపలతో ఆ భోగి మంట చుట్టూ తిరిగి భోగి పిడకలు మంటలు వేసే కార్యక్రమం నిర్వహించారు.



ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ, సంతోషాలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట రాష్ట్ర సర్పంచుల సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు పడాల వెంకటరామారెడ్డి గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## వేళ్ళచింతలగూడెంలో కబడ్డీ స్టేడియం నిర్మిస్తా-ఎమ్మెల్యే మద్దిపాటి





**గోపాలపురం,పెన్ పవర్ జనవరి 13.** నియోజకవర్గంలోని గోపాలపురం మండల పరిధిలోని వేళ్ళచింతలగూడెం గ్రామంలో వచ్చే ఏడాదికి కబడ్డీ స్టేడియం నిర్మించి అక్కడే ఆటలు ఆడే విధంగా చర్యలు తీసుకుంటానని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు అన్నారు.సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని వేళ్ళచింతలగూడెం గ్రామంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి.దేశవ్యాప్తంగా పది మహిళా జట్లు,9 పురుషుల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.మూడు రోజులు పాటు ఈ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారిణిలు,కోచ్ లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ వచ్చే ఏడాదికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సాంప్రదాయబద్ధమైన పల్లె ఆటలు ఆడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.అయితే ముఖ్యంగా యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు.ఆటలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు.నేటి ఆధునిక ప్రపంచంలో మానవుడు ఎన్నో రోగాలతో పోరాటం చేయవలసి వస్తుందన్నారు.అనారోగ్యానికి కారణం సరైన శారీరక వ్యాయామం లేకపోవడమేనని హితవు పలికారు.ప్రతి ఒక్కరూ కార్యరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు తప్పనిసరి అని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం పలువురు క్రీడాకారులు మాట్లాడుతూ ఇటువంటి మారుమూల గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు.పలువురు కోచ్ లు మాట్లాడుతూ ఇండియన్ రైల్వే జట్టు ఇటువంటి మారుమూల ప్రాంతాల్లో జరిగే పోటీల్లో పాల్గొడం దేశంలో ఇదే మొదటిసారి అయ్యుంటుందని ప్రశంసించారు.కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయి కోచ్లైన బాల నిషా,మంగళ్ దేశాయ్,రీతి నాగి,పయత్, పూజ,రీతు కుమారి తదితరులను ఘనంగా సన్మానించారు.వీరంతా దేశ అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో రాణించి బంగారు పథకాలు అర్జున అవార్డులు పొందిన వారు.అనంతరం ఈ పోటీలకు తన వంతు సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు,పోటీలను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఘంటా మధు కృష్ణ,రాష్ట్ర కబాడీ అసోసియేషన్ ప్రతినిధి ఎలమంచిలి శ్రీకాంతులను అతిథులు,క్రీడాకారులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కొర్లపాటి రాము,పిన్నమనేని చిన్నబాబు,దుగ్గిరాల శ్రీనివాసరావు,అల్లూరి చందు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదలు కడుపునిండా అన్నం తినడమే కుటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 13:** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ సోమవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ జ్యోతుల భాను జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇర్రిపాక గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు ఆర్థిక సహాయంతో ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ పాలక మండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై పేదలకు భోజనం వడ్డించి కూటమి ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో పాటు అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదల ఆకలి తీరుస్తుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, నెహ్రూ మనవడు అనీష్ నెహ్రూ, జ్యోతుల నాగబాబు కుమార్తె గౌతమి, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చినబాబు, ఇర్రిపాక నీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల ఈశ్వరరావు, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, రాయి సాయి, న%శీ%డ్ల చిరంజీవి, కోనేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత



**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 13:**
పెద్దేవం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికులకు, సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ చేతుల మీదుగా అందచెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్రావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండటానికి ముఖ్య కారణం పారిశుద్ధ్య కార్మికులు అని అన్నారు. ఎప్పటికప్పుడు గ్రామంలోని వీధులలో ఉన్న చెత్తను తొలగించి వీధులను పరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలు రోగాల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి: బుచ్చిబాబు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 13:**ఆరుగొలను గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్మికులు కృషి చేయాలని ఆ గ్రామ సర్పంచ్ పీతల బుచ్చిబాబు కోరారు. సోమవారం స్థానిక సచివాలయంలో సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆరుగొలను గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అడపా అప్పలరాజు, కార్యదర్శి రవిచంద్ర, పంచాయతీ సభ్యుడు కాసగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## తాగిన మత్తులో కత్తితో దాడి



వై రామవరం, పెన్ పవర్, జనవరి 13: సంక్రాంతి సందర్భంగా సంబరాలు చేసుకునేందుకు ఏర్పాటు చేసే మైక్ సెట్ లలో జరిగిన వివాదములో కత్తితో దాడి చేసిన సంఘటన ధారగడ్డ పంచాయతీ బూసి కోటలో సోమవారం సాయంత్రం జరిగిందని పంచాయతీ ఉప సర్పంచ్ రాఘవ తెలిపారు.


రాఘవ తెలిపిన వివరాల ప్రకారం ధారగడ్డ పంచాయతీ బూసి కోట గ్రామానికి చెందిన కొండ్ల బొజ్జి రెడ్డి, కొండ్ల ధర్మారెడ్డిని అకారణంగా కత్తితో గాయపరిచాడని ఉపసర్పంచ్ రాఘవ తెలిపారు. సంక్రాంతి సందర్భంగా బూసి కోట గ్రామంలో మైక్ సెట్ ఏర్పాటు చేసుకొనుటకు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మైక్ సెట్ ఏర్పాటు చేయవద్దని ఆగ్రాహించిన కోండ్ల బొజ్జి రెడ్డి, కోళ్ల ధర్మారెడ్డి పై కత్తితో దాడి చేశారని తెలిపారు. క్షతగాత్రుని పక్కనే ఉన్న గుర్తేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందన్నారు. ఈ విషయంపై వై రామవరం ఎస్ఐ కు ఫోనులో ఫిర్యాదు చేయడం జరిగిందని రాఘవ తెలిపారు.

## ఆలమూరులో శ్రీమాన్ పగడాల ఆనంద తీర్థాచార్యులు వారి ప్రసంగ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 13:** ఆలమూరు గ్రామంలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానముల దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి శ్రీ మాన్ పగడాల ఆనంద తీర్థాచార్యుల వారి ప్రసంగ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి సేవలో పునీతులవుతున్న తీర్థానందాచార్యులు అదృష్టవంతులని అన్నారు. వారి ప్రసంగాలను, సేవలను ప్రజలందరికీ చేరువవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా సత్యానందరావు తీర్థాచార్యుల వారిని దుశ్శాలువాలు కప్పిసత్కరించారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, వంటిపల్లి పాపారావు, సాలి సత్యనారాయణ, కేతా రాంబాబు, వెర్రియ్యా, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్‌స్టాపబుల్ పుస్తక ఆవిష్కరణ.




**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 13:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆన్‌స్టాపబుల్ పుస్తక ఆవిష్కరణ జరిగింది. జేఈఈ, ఎన్ఈఈటీ ప్రవేశ పరీక్షల్లో సులభంగా ర్యాంకులను సాధించేందుకు వీలుగా ఆలమూరు మండలంలోని చింతలూరుకు చెందిన ఎన్‌బీవీఎస్ ఎడ్యుకేషనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సుబ్బు ఇన్నోలేటివ్ క్లాస్ అధినేత నామాల బాల వెంకట సుబ్బారావు స్వయంగా ఈపుస్తకాన్ని వ్రాసారు. స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా ఈపుస్తకాన్ని పూర్వ గురువుల చేత ఆవిష్కరించారు. అనంతరం సహచర మిత్రులకు ఈఆన్‌స్టాపబుల్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు.

# జూద క్రీడల మధ్య -రక్త మోడీని కోడి





**-జాతరను తలపించిన కోడిపందాలు**
**-కన్నెత్తైనా చూడని పోలీసులు**
**-గుండాట, పేకాట జోరు**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 13:** జూద క్రీడల మధ్య కోడిపుంజులు రక్తమోడాయి. సంవత్సర కాలం పాటు పెంచిన కోళు వారి కళ్ళ ఎదుట ప్రాణాలు విడిచాయి. ఉన్నత న్యాయస్థానం సాంప్రదాయపద్ధంగా కోడిపందాలు నిర్వహించుకోవచ్చు అని ఆదేశించడంతో పందెం రాయుళ్లకు కలిసి వచ్చింది. కోళ్లకు కత్తులు కట్టకుండా పందాలు వేసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. దీనిని ఆసరా చేసుకున్న పందెం రాయుళ్లు కత్తులు కట్టి బహిరంగంగానే పందాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో జాతరను తలపించే విధంగా పెద్ద పెద్ద షామ్యానాలు వేసి ఈ పందాలు నిర్వహించారు. వీటికి జోడుగా గుండాట, పేకాట జోరుగా నిర్వహించారు. పందెం నిర్వాహకులు పందెం రాయుళ్ల నుండి భారీ ఎత్తున సొమ్ములు తీసుకొని పందాలతో పాటు గుండాట పేకాట తదితర జూద క్రీడలను నిర్వహించుకోవడానికి అనుమతులు ఇచ్చారు. జిల్లాలోని ప్రతి మండలంలోనూ ప్రతి గ్రామంలోనూ పందాలు జోరుగా సాగాయి . అయినా పోలీసులు కన్నెత్తయిన చూడలేదు. గ్రామాల్లో కోడిపందాలు నిర్వహిస్తే జూద క్రీడలు ఆడితే తమకు సమాచారం ఇవ్వాలని ఇటు రెవెన్యూ శాఖ అటు పోలీస్ శాఖ ఆర్భాటంగా ప్రకటనలు చేసింది. కొన్ని గ్రామాల్లో అయితే ప్రదర్శన కూడా నిర్వహించాయి. ఇంత ఆర్భాటంగా ప్రకటనలు చేసిన పోలీసులు రెవెన్యూ శాఖలు ఏ గ్రామంలో కూడా పందాలు నిర్వహణలో ఆపలేకపోయాయి. ఆయా గ్రామాల్లో కత్తులు కట్టి పందాలు వేస్తున్నారని గుండాట పేకాట వంటి జూద క్రీడలను నిర్వహిస్తున్నారని పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన కన్నెత్తైన చూడలేదు సరి కదా వాటిని ఆపలేకపోయారు. దీంతో పందెం నిర్వాహకులకు పందెం రాయుళకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వీటిని నిర్వహించారు. నిరభ్యంతరంగా సాగిన పందాలు మంగళవారం బుధవారం గురువారం లో కూడా నిర్వహించడానికి సన్నద్ధమవుతున్నారు. రాత్రి సమయంలో కూడా వీటి నిర్వహించడానికి ఫ్లడ్ లైట్లను కూడా నిర్వాకులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ పందాలు వల లక్షల రూపాయలు చేతులు మారాయి. ఇన్ని జరుగుతున్న పోలీసులు ఏమాత్రం స్పందించలేదు. ఉభయగోదావరి జిల్లాలో ఈ సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారని ఈ సందర్భంగా కోడిపందాలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అందరికీ తెలిసిందే. వీటిని చూసేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఉభయగోదావరి జిల్లాలకు సంబంధం ఉన్నవారు ఈ మూడు రోజులు ఇక్కడ ఉండి ఈ పందాల్లో భాగస్వాములు అవుతారు. పోలీస్ శాఖ కు తాము డబ్బులు ఇచ్చామని పందెం నిర్వాహకులు బహిరంగంగానే చెబుతున్నారు అందుకే ఈ పందాల్లో జూద క్రీడలు జరుగుతున్నా పట్టించుకోలేదని విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఈ పందాల నిర్వహణకు పోలీసులకు భారీ ఎత్తున ముడుపులు అందాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ కోడిపందాలు నిర్వాణకు అడ్డు చెప్పలేమని వాటిని నియంత్రణ చేయలేమని పోలీసులే చెప్పడం విశేషం. పందెం రాయుళ్ల ఆనందానికి, లక్షలాది రూపాయలు సంపాదనకు కోళ్లు బలవుతున్నాయి. రక్తాన్ని బరిలో కారుస్తున్నాయి. అప్పటివరకు యజమానుని చేతులు జీడిపప్పు, బాదంపప్పు, ఇతరత్రా డ్రై ఫ్రూట్స్ వంటివి తిని చివరకు పందెం రాయుళ్ల చేతిలో తుది శ్వాస విడుస్తున్నాయి. వీటిని అదుపు చేసేవారు కరువయ్యారు. ప్రతి ఏడాది సంక్రాంతి మూడు రోజులు లక్షలాది కోళ్లు బరిలో రక్తం కార్చి ప్రాణాలు విలవిలాడుతూ విడుస్తున్నాయి. వీటిని అడ్డుకట్ట వేసేది ఎవరో అంతుచిక్కని పరిస్థితి.



# భోగి పండుగ..భోగభాగ్యాల వెల్లువ.





పెదపళ్లలో బారీ భోగి 'దండ'

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 13:** భోగి పండుగ పర్వదినాన తెలుగు వాకిళ్లు సప్త వర్ణ శోభితమైన గొబ్బెమ్మలతో కళకళలాడాయి. తెలుగు లోగిళ్లు పిండివంటలతో ఘుమఘుమలాడాయి, బంధువులతో కిటకిటలాడాయి. సాంస్కృతిక, వినోద కార్యక్రమాలతో గ్రామాలు సందడితో అలరించాయి. ధ్ ణాయనంలో తాము పడ్డ కష్టాలను, నష్టాలను, బాధలను అగ్ని దేవునికి ఆహుతిని చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖ సంతోషాలు కల్పించాలని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అంటారని పురాణ, ఇతిహాసాలు చెబుతున్నాయి. భోగి దండను వెలిగిస్తే భోగ భాగ్యాలు, సిరి సంపదలతో అలరారుతారనే నమ్మకం భక్తుల్లో ప్రగాఢ విశ్వాసంగా ఉంది. మండలంలోని వివిధ గ్రామాల్లో భోగి పండగ పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈఏడాది జిల్లాల్లో మరెక్కడా లేని విధంగా మండలంలోని పెదపళ్లలో సుమారు 200 మీటర్ల పొడవైన భోగి దండను తయారు చేసి మంటల్లో ఆహుతి చేయడం ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్న పొగడ్తలు మధ్య ఈభోగి దండను తొలుత స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి శ్రీపోలేరమ్మ ఆలయం వరకూ ఈబారీ భోగి దండను భక్తులు ఊరేగించారు. వ్యాపారవేత్త జాస్తి వెంకటేశ్వరరావు, నామాల రుద్రయ్య చౌదరి, యన్నన రాజేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో ముఖ్య కూడళ్లలో పాత చెక్కసామానులను, కలప దుంగలను సేకరించి అక్కడక్కడా వేసిన బారీ భోగిమంటలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

చిన్నారులకు భోగిపళ్లతో అక్షింతలు

చీడ పీడల నుంచి రక్షణ పొందాలని కోరుతూ చిన్నారులను భోగిపళ్లతో నెత్తిన అక్షింతలుగా పోసి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు దీవెనలు అందించారు. భోగి పండుగ పర్వదినాన చిన్నారులను భోగి పళ్లతో దీవిస్తే సాక్షాత్తు ఆభగవంతుడే వచ్చి దీవించినట్లు భక్తుల భావించడం ఆనవాయితీగా వస్తుంది. చిన్నారులు బుడి బుడి అడుగులు వేసుకుంటూ ఆవు పేడతో చేసిన పిడకలను చేతబట్టుకుని ఎర్రని భోగి మంటల్లో వేసి కేరింతలు కొట్టడం స్థానికులను ఆనందోత్సాహనిరి గురి చేసింది..

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ జనవరి 13 :** విజయనగరం జిల్లాలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే కోడి పందాలు, పేకాటలు మరియు ఇతర జూద క్రీడలపై జిల్లా పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 13 న తెలిపారు. సంక్రాంతి పండగ పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా జిల్లా పోలీసులు చేపట్టిన ముం దస్తు చర్యలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా ఎస్పీ అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామా లను సందర్శించి, గ్రామ పెద్దలు, స్థానికులతో సమావేశాలు ఏర్పాటు చేసి, సంక్రాంతి పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిర్వహించ వద్దని, గ్రామాలకు చెడ్డ పేరును తీసుకు రావ ద్దని, సంక్రాంతి పండగను సంప్రదాయ రీతిలో నిర్వహించు కోవాలని, పోలీసుశాఖకు సహక రించాలని కోరామన్నారు. నిబంధనలు అతిక్ర మించి, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడితే, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. గ్రామ శివార్ల ప్రాంతాల్లో డ్రోన్స్ తో నిఘా పెట్టామని, పోలీసు, రెవెన్యూ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేకం గా మండల స్థాయిలో బృందాలను కూడా ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. విజయనగరం రూరల్ పోలీసు స్టేషను పరిధిలోని కోరుకొండపాలెం గ్రామంలో అనధికారంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసి, వారి వద్ద నుండి 30 క్వార్టరు మద్యం బాటిళ్ళును స్వా ధీనం చేసుకొన్నామన్నారు. గరివిడి మండలంలో జి.అగ్రహారం గ్రామ శివార్లలో అనధికారంగా మద్యం విక్రయిస్తున్న ఒకరిపై కేసు నమోదు చేసి, 16 క్వార్టరు మద్యం బాటిళ్ళును స్వా ధీనం చేసుకున్నామన్నారు. బొబ్బిలి మండలం దిబ్బగుడ్డివలన గ్రామ శివార్లలో పేకాట ఆడు తున్న వారిపై బొబ్బిలి పోలీసులు రైడ్ చేసి, పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసి, ఐదుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.35,200/-ల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లును సీజ్ చేసామన్నారు. డెంకాడ మండలం గొలగాం గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపై డెంకాడ పోలీసులు రైడ్ చేసి, పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.15,100/-ల నగదు, మూడు మో టారు సైకిళ్ళును సీజ్ చేసామన్నారు. డెంకాడ మండలం చొల్లంగిపేట గ్రామ రచ్చబండ వద్ద పేకాట ఆడుతున్న వారిపై డెంకాడ పోలీసులు రైడ్ చేసి, పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.5, 250/-ల నగదు సీజ్ చేసామన్నారు. గజపతినగరం మండలంలో కోడి పందాలు ఆడు తున్న వారిపై పోలీసులు రైడ్ చేసి, కోడి పం దాలు ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసు కొని, వారి వద్ద నుండి రూ.8,100/-ల నగదు, రెండు కోడిపుంజులను సీజ్ చేసామన్నారు.



బొండపల్లి మండలంలో కోడి పందాలు ఆడు తున్న వారిపై పోలీసులు రైడ్ చేసి, కోడి పందా లు ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసు కొని, వారి వద్ద నుండి రూ.8,900/- ల నగదు, ఆరు కోడి పుంజులను సీజ్ చేసామన్నారు.

సంక్రాంతి పండగ పేరుతో కోడి పందాలు, పేకాటలకు దూరంగా ఉండాలని, పండగను సంప్రదాయ రీతిలో నిర్వహించు కోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరోసారి ప్రజలకు పిలుపునిచ్చారు.

# కడశిల్ప గ్రామంలో ఘనంగా భోగి వేడుకలు.





**చింతపల్లి పెన్ పవర్ జనవరి13 :-**మన్య ప్రాంత ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. గిరిజన గ్రామ పల్లెలు, భోగి మంటల కాంతులతో విరజిమ్ముతున్నాయి. తమ కష్టాలను తొలగించాలని మన్య ప్రాంత ప్రజలు అగ్ని దేవుడిని ప్రార్థిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే భోగి మంటలతో ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేస్తూ చిన్నా పెద్దా సందడి చేస్తున్నారు. మండలంలోని కడశిల్ప గ్రామంలో భోగి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ భోగిని ఉద్దేశించి కడశిల్ప గ్రామ పెద్దలు మాట్లాడుతూ, సాధారణంగా చలికాలం కాబట్టి వెచ్చదనం కోసం భోగి మంటలు వేస్తారని అందరూ భావిస్తారు. కానీ ఇది వెచ్చదనం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నేలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు. ఆవుపేడతో చేసిన పిడకలని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మక్రిములు నశించి, ఆక్సిజన్ గాలిలోకి అధికంగా విడుదలవుతుంది. దీనిని పీల్చడం వల్ల ఆరోగ్యానికి మంచిది. చలికాలంలో అనేక వ్యాధులు ప్రబలుతాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పిడిస్తాయి. భోగి మంటల నుంచి వచ్చే గాలి వాటికి ఔషధంగా పని చేస్తుంది. భోగి మంటల్లో రావి, మామిడి, మేడి మొదలైన ఔషద చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఈ ఔషద మూలికలను ఆవు నెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వల్ల విడుదల అయ్యే గాలి అతి శక్తివంతమైంది. ఇది ఒకరకంగా అగ్ని దేవుడికి ఆరాధన, మరోరకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం కూడా.ఇక దక్షిణాయనానికి చివరి రోజుగా భోగిని భావిస్తారు. అందుకే దక్షిణాయనంలో పడ్డ కష్టాలు, బాధలను భోగి మంటల రూపంలో అగ్ని దేవుడికి సమర్పించి రాబోయే ఉత్తరాయణ కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలనే పరమార్థమే భోగి పండుగ విశిష్టత. అంతేకాదు ఈ భోగి పండుగ వస్తూవస్తూ సంవత్సరానికి సరిపడా ధాన్యాన్ని వెంటతెస్తుంది.. భోగ భాగ్యాలు ప్రసాదించే పండుగతోనే సంబరాలు మొదలవుతాయనీ కడశిల్ప గ్రామ పెద్దలు అన్నారు.

## 20 నుండి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుకు అవగాహన



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 13 :**
కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు పై ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 2 వరకు 14 రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శరీరం పై స్పర్శ లేని మచ్చలు, చర్మం పై రాగి రంగు మచ్చలు, లావుగా మారిన, నొప్పి తో కూడిన నరములు, కాళ్ళు లేద చేతులు కండరాలలో బలహీనత ఉన్న, చేతులు, పాదాలు నరములలో తిమ్మిర్లు తదితర లక్షణాలు ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంపై డ్వాక్రా, మెప్మ , అంగన్వాడీల ద్వారా ప్రచారం జరగాలని, ఈ అవగాహనా కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటిని ఏఎన్ఎం, వాలంటీర్స్ సందర్శించాలని అందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో కుష్టు వ్యాధిపై ఉన్న అపోహల గురించి ప్రజలకు అవగాహన కల్పించి. కుష్ఠ వ్యాధి సోకిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని తెలిపారు. 14 రోజుల పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్ఠ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. కుష్టు వ్యాధి లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందించడం వల్ల ఆరు మాసాలలో పూర్తిగా నయం అవుతుందని ఆయన తెలిపారు. పాఠశాలల్లో పిల్లలకు వైద్య పరీక్షలు చేయాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఏ ఎన్ ఎం, ఆశా వర్కర్ల బృందంతో డోర్ టు డోర్ సర్వే, సర్వేను పర్యవేక్షించే మండల స్థాయి వైద్య అధికారి, క్లస్టర్ స్థాయి సి హెచ్ ఓ సర్వే ప్రక్రియను పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో కుష్టు వ్యాధి కేసులు నమోదు అయితే వాటికి కారణాలు సమర్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కుష్టు వ్యాధి కేసుల డేటాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాల వారీగా సమర్పించాలని ఆయన చెప్పారు. కుష్టు వ్యాధి వ్యాప్తిని ఆపడానికి కుటుంబ సభ్యులు చేయవలసినవి, చేయకూడని వాటి జాబితాను అందజేసి, సూచనలు చేయాలని అన్నారు.

# అంగరంగ వైభవంగా భోగి వేడుకలు

- భోగి వేడుకల్లో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్
- సాంప్రదాయ బద్ధంగా భోగి వేడుకలు, ప్రత్యేక ఆకర్షణగా తప్పుడు గుళ్ళు
- భోగి మంట చుట్టూ హుషారుగా మహిళలు యువకుల డ్యాన్స్
- ఉత్సాహంగా పాల్గొన్న జనసేన కార్యకర్తలు
- విశాఖ దక్షిణం పంపావా



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జనవరి 13 :**జనసేన పార్టీ నగర కార్యాలయంలో జనసేన నగర అధ్యక్షులు మరియు సౌత్ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు.భోగి మంటవేసి వేడుక ప్రారంబించారు తెల్లవారు జామున 5 గంటలకు చేరుకున్న పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలతో ,కేరింతలు , డాన్సులు వేస్తూ భోగి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు భోగి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా తప్పుడు గుళ్ళు నిలిచాయి. వేడుకలో మహిళలు, యువతీ ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో జనసేన సిటీ కార్యాలయంలో ప్రత్యేక పండుగ శోభ నెలకొం ది. ఈ సందర్భంగా భోగివేడుకలో పాల్గొన్న అందరికీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు భోగి ,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు,

ఈ కార్యక్రమంలో జనసేన మహిళా కోఆర్డినే టర్స్ అమరాపు దుర్గ, నాగలక్ష్మి, కిరణ్ ప్రసాద్ , సమన్వయకర్త శివప్రసాద్ రెడ్డి,మాజీ కార్పొ రేటర్ నారా అమ్మాజీ జనసేన వార్డ్ అధ్యక్షులు గుండు సురేషబాబు (చంటి ), అంగటి శ్రవణ్, బోగిల శ్రీనివాస్ పట్నాయక్, లెంక త్రినాధ్, ఆంథోనీ, జనసేన నాయకులు నారా నాగేశ్వరావు, కోసూరి శ్రీనివాసరావు,మరియు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు..





## శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో సంక్రాంతి సంబరాలు





**సింహాచలం, పెన్ పవర్, జనవరి 13 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానం, సింహచలం. కొండ పై భోగిసంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా హిందూ సనాతన ధర్మాన్ని మరియు సంప్రదాయ బద్ధమైన తెలుగువారి
సంస్కృతిని, గ్రామీన జీవనాన్ని ప్రతిబంబించే విధముగా సింహగిరి కొండపై జరిగాయి. భోగి సాయంత్రం గోదాదేవి కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. ముఖ్యముగా భక్తులకు కనువిందు చేసే విధముగాను, తెలుగు గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విధముగా భోగి పండుగ రోజున భోగి
మంటలు ఏర్పాటు, గొబ్బెమ్మలతో ముత్యాల ముగ్గులు, చెరుకు గెడల జాలువలుతో పాటుగా డూడూ బసవన్నలు విన్యాసాలు, జంగందేవర కొమ్మదాసరి, హరిదాసు వేషధారణలు, కపిలగోవు, కపిల గిత్త, ఎడ్లబండి ప్రదర్శనలతోపాటు వేదమంత్రోచ్చరణతో గోపూజా కార్యక్రమము కనుల విందుగా జరిగింది.









## యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి .

- ఏ.ఐ.వై.ఎఫ్ 22 వ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మహా సభల గోడ పత్రికల ఆవిష్కరణ .



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 13** :నిరుద్యోగ యువతకు ఉద్యోగ ,అవకాశాలు క ల్పించే బాధ్యత రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలపై ఉం దని సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె స్టాలిన్ డిమాండ్ చేసారు.గాజువాక చైత న్య నగర్ లో ఆదివారం ఏ. ఐ.వై ఎఫ్ 22వ రాష్ట్ర మహాసభ ల గోడ పత్రికల ను సిపిఐ , ఏ. ఐ. వై. ఎఫ్ ప్రతినిధులతో కలిసి స్టాలిన్ ఆవిష్క రించారు .అనంతరం స్టాలిన్ మాట్లాడుతూ శ్రీకాకుళం లో ఫిబ్రవరి 6 నుంచి నాలుగు రోజుల పాటు అఖిల భారత యువజన సమాఖ్య ( ఏ. ఐ.వై. ఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు జరుగ నున్నాయని అన్నారు . ఈ మహాసభల విజయ వంతానికి ప్రజలు, విద్యార్థులు యువత సహ కరించాలని కోరారు. ఏ. ఐ వై ఎఫ్ జిల్లా అధ్య క్షులు కె. అచ్యుత రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ యువతకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువతకు హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ నీ ప్రధాని నిలబెట్టుకో లేదని విమర్శించారు . ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ.నాయకులు జి. ఆనంద్ , అప్పా రీ విష్ణు మూర్తి, పి. దుర్గారావు , ఏ. ఐ.వై ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కె. శివ కుమార్ పాల్గొన్నారు

# డ్రైవింగ్ చేసే ప్రతీ ఒక్కరి

- చింతపల్లి పోలీసు వారి సూచనలు
- సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 13:-** సంక్రాంతి పండుగకు తమ సొంత ఊళ్లకు వెళ్లే ప్రతీ ఒక్కరు గమనించగలరు చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ మాట్లాడుతూ ప్రపంచంలో జన్మపొందటానికి తల్లి గర్భంలో తొమ్మిది నెలలు వేచిచూడాలి.
నడవడానికి 2 సంవత్సరాలుస్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు
ఓటు హక్కు కై 18 సంవత్సరాలు ఉద్యోగం కోసం 25సంవత్సరాలు
పెళ్లి కోసం25నుండి 30 సంవత్సరాలు ఇలా ఎన్నో సందర్భాలలో వెయిట్ వేచి ఉంటాము. కానీఓవర్ టేక్ చేసేసమయంలో, వాహనాలునడుపుతున్నపుడు 30 సెకన్లు కూడా ఆగలేకపోతున్నాము తర్వాత తప్పిపోయి ఏమన్నా ఆక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు,వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి. కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి. ముందు వెళ్ళేవాడు వెళ్లనీవెనకాల హాయిగా వెళ్లిపో
దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ , హెల్మెట్ వాడుతూ వాహనాలు నియంత్రణ లో ఉంచుకొని నడపండి,మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి మీకోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలుమీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి. జాగ్రత్తగా వెళ్ళండి

# భోగి మంటల్లో కరెంటు బిల్లులు దగ్ధం

- కూటమి సర్కారుపై వినూత్న నిరసన
- సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘం సభ్యుడు వి చంద్రయ్య.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 13.**సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలో గల వనుగుమ్మ, మెట్టబాధిపుట్టు గ్రామాలలో సిఐటియు మండల కార్యదర్శి కొర్ర శంకర్రావు, గిరిజన సంఘం నేత వి చంద్రయ్య ఆధ్వర్యంలో భోగి మంటలో కరెంటు బిల్లులు దగ్ధం చేసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకముగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మాటలు మార్చి స్మార్ట్ మీటర్లు పెట్టడం, విద్యుత్ సుంకలను పెంచి ప్రజల మీద భారం మోపడం సరికాదన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రభుత్వం పెంచుతున్న విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇదేవిధంగా చార్జీల పేరుతో పెంచుతున్న విద్యుత్ చార్జీలను అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు నిరసన వ్యక్తం చేశారన్నారు. ఇప్పుడు అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం విధానాల్ని అమలు చేస్తూ విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులు కొట్టాలని లోకేష్ పిలుపు ఇచ్చారని, ఈ నిరసనను "బాదుడే బాదుడు" పేరుతో ప్రజల వద్దకు వచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ట్రూ అప్ చార్జీల పేరుతో పెంచుతున్న విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు బిగించవద్దని డిమాండ్ చేస్తున్నమన్నారు. స్మార్ట్ మీటర్లు పూర్తిగా రద్దు చేయకపోతే ప్రజలందరితో కలిసి పార్లమెంట్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ చండాల్, బి రాంమూర్తి, ఎస్ దన్ను తదితరులు పాల్గొన్నారు.

# 74వ వార్డులో భోగి సంక్రాంతి సంబరాలు



**గాజువాక పెన్ పవర్, జనవరి 13:**74 వ వార్డు పరిధి దయాల్ నగర్ కోరి రోడ్డు శ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయం ప్రగణంలో సంక్రాంతి ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో తెల్లవారుజామున ఉదయం నాలుగు గంటలకు భోగి మంటలు వేయడం జరిగినది దీనికి ముఖ్య అతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా భోగిమంటలు వెలిగించి స్వర్ణ నూకాంబికాను దర్శినం చేసుకొని చిన్నారులకు భోగి పళ్ళు వేచి అనంతరం పిల్లల ఆటలు పోటీలు మరియు మహిళలు ముగ్గులు పోటీలు ప్రారంభించడం జరిగినది వంశి రెడ్డి మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాల్లో నా చేత భోగిమంటలు వెలిగించడం నాకు ఎంతో ఆనందంగా ఉంది ప్రతి సంవత్సరం ఇలాగే సంబరాలు జరుపుకోవాలని ఈ నూకాంబిక అమ్మవారు దీవెనలు ఈ గ్రామ స్తులు అందరి పైన ఉండాలని ఈ గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో 65వ వార్డు కార్పొరేటర్ నరసింహ పాత్రుడు. మరియు సంక్రాంతి ఉత్సాహ కమిటీ మరియు మహిళలు యువకులు పాల్గొనడం జరిగినది

# భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం.

- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యధర్శి బాలదేవ్

**అరకులోయ పెన్ పవర్ 13:** ప్రజలపై విద్యుత్ బారాలను మోపి పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తుందని పెంచిన సర్ చార్జీలు సర్దుబాటు చార్జీలు తక్షణమే రద్దు చేయాలని సోమవారం ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలు తీవ్రస్థాయిలో మోపిందని సర్దుబాటు చార్జీల పేరుతో గతంలో వాడుకున్న విద్యుత్ ను ప్రస్తుత బిల్లుతో కలిపి వందలాది రూపాయలు పెంచుతున్నారని విద్యుత్ డిస్కంలో సంస్కరణల పేరుతో ప్రైవేట్ సంస్థలకు బడా వ్యాపారవేతలకు కట్టబెడుతున్నారని విద్యుత్ ప్రైవేటీకరణ చేయరాదని పెంచిన సర్ చార్జీలు సర్దుబాటు చార్జీలు తక్షణమే రద్దు చేయాలని లేనిపక్షంలో 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటం నాంది పలుకుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ కాలనీ యువకులు ప్రభుదాస్ స్టాలిన్ దేవ్ భరత్ దేవ్ హష్మి దేవ్ సోమేశ్ కుమార్ చైతన్య ప్రదీప్ సుమిత్ర బంకా మోజెస్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# భోగి మంటలతో సమస్యలు దహనమవ్వాలి

- రోజు తాగునీరు ఇవ్వాలి, డంపింగ్ యార్డ్ తరలించాలి
- చెరువులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలు తొలగించాలి
- రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి, షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలి
- మాతా శిశు, విద్యార్థుల మరణాలు నియంత్రించాలి
- భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ రావు




**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, జనవరి -13,** భోగి మంటలతో సమస్యలు దహనమవ్వాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు అన్నారు. సోమవారం పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్డులో వేసిన భోగిమంటల్లో ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, కోలా కిరణ్, సాయి శివ తదితరులతో కలిసి పార్వతీపురాన్ని వేధిస్తున్న సమస్యల వినత పత్రాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురాన్ని పలు సమస్యలు వేధిస్తున్నాయన్నారు. ఈ భోగి మంటలతో అవి దహనమయ్యేలా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రతిరోజు నీరు ఇవ్వాలన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ ను తరలించాలన్నారు. గోతులు పూడ్చి కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. సీతానగరం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలన్నారు. కబ్జాకు గురైన చెరువులు, వరహాల గెడ్డ ప్రభుత్వ భూములను రక్షించాలన్నారు. సీతానగరం కోటిపాము తదితర వంతెనలు స్థానంలో కొత్తవి నిర్మించాలన్నారు. మాతా శిశు, విద్యార్థుల మరణాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్య, వైద్యం, ట్రాఫిక్ సమస్యలు తక్షణమే పూర్తి చేయాలన్నారు. అక్రమ క్వారీలు, లీజు మైనింగ్ లు రద్దు చేయాలన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కారానికి పాలకులు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలు పరిష్కారానికి తమ పార్టీ రూపకల్పన చేసింది అన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# "జంఝావతి"కి జలహారతి

- తక్షణమే ప్రాజెక్టు పూర్తిస్థాయి పనులు ప్రారంభించాలి
- జంఝావతి ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి సమీక్షించాలి
- పాలకులు, అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి
- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు



**కురుపాం /పార్వతీపురం:పెన్ పవర్,జనవరి -13**

జంఝావతికి జలహారతి కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు నిర్వహించారు. సోమవారం ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, సలహాదారు వగ్రీ శివకృష్ణ, ప్రతినిధులు తుంబలి శివాజీ, శ్రీహరి తదితరులతో కలిసి పార్వతీపురం మండలం జిల్లా, కొమరాడ మండలంలో గల జంఝావతి రబ్బరు డ్యాం వద్ద జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంఝావతి జలాశయ పథకం శిలాఫలకానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఐదు దశాబ్దాలుగా ఉత్సవ విగ్రహంలా పడి ఉన్న శిలాఫలకం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం రబ్బర్ డ్యామ్ వద్ద జంఝావతి నదిలో పువ్వులు, పసుపు, కుంకుమ, కర్పూరంతో జల హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ ఇప్పటికే తమ సంధ్య తరపున నీటి వనరులను సందర్శించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా జంఝావతి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలని కోరుతూ ఇటీవల జంఝావతి ఆయకట్టు గ్రామాల్లో కన్నీటియాత్ర, బైక్ ర్యాలీ తదితర కార్యక్రమాలను నిర్వహించమన్నారు. కన్నీటి యాత్ర ద్వారా రైతులు, సర్పంచుల నుండి వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖలకు చెందిన మంత్రులకు సమర్పించడం జరిగిందన్నారు. తక్షణమే ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమీక్షించాలని, ఒడిస్సా తో సంప్రదింపులు జరిపి ప్రాజెక్టు పూర్తిస్థాయి పనులు ప్రారంభించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో, ఒడిస్సాలో, కేంద్రంలో ఒకే అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో ఇప్పుడు సాధ్యమవుతుందన్నారు. జిల్లాకు చెందిన పాలకులు, అధికారులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. తక్షణమే ముఖ్యమంత్రి దీనిపై దృష్టి సారించాలన్నారు. ఆయా బాధిత గ్రామాల్లో పర్యటించి రైతుల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. ప్రాజెక్టు పూర్తయ్యేంతవరకు తమ ఉద్యమ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సమితికి చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా చీరలు పంపిణీ చేసిన సర్పంచు కుందేరి రామకృష్ణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ స్వగృహమందు సుమారు 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుందేరి రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని తెలిపారు. సంక్రాంతి కానుకను ఇస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మోసం చేసిందని అన్నారు. సంక్రాంతి పండగలో ప్రజలు సుఖసంతోషాలతో హాయిగా వర్ధిల్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ బి.గోవింద్,గ్రామ పెద్ద కుందేరి నాగరాజు,వార్డు సభ్యులు



సోములమ్మ,రాజేశ్వరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ దక్షిణం లో అంగరంగ వైభవంగా భోగి వేడుకలు





- జగదాంబ జంక్షన్ లో ఘనంగా భోగి వేడుకలు
- భోగి వేడుకల్లో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 13:** దక్షిణ నియోజకవర్గం జగదాంబ జంక్షన్ వద్ద నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. భోగి మంట వేసి వేడుక ప్రారంబించారు .తెల్లవారు జామున 5 గంటలకు చేరుకున్న కూటమి శ్రేణులు ఆనందోత్సవాలతో ,కేరింతలు , డాన్సులు వేస్తూ భోగి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ భోగి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వేడుకలో మహిళలు,యువతీయువకులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో జగదాంబ జంక్షన్ లో ప్రత్యేక పండుగ శోభ నెలకొంది.భోగి చుట్టూ తిరుగుతూ డ్యాన్స్ చేశారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాటు టిడిపి ఇన్చార్జ్ సుధాకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు...

అనంతరం జనసేన పార్టీ నగర కార్యాలయంలో జరిగిన సంక్రాంతి వేడుకలో జనసేన పార్టీ విశాఖపట్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ శ్రేణులతో పాల్గొన్నారు ఈ సందర్భంగా భోగివేడుకలో పాల్గొని ,అందరికీ భోగి , సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యుత్ భారాలు రద్దు చేయాలని కోరుతూ:సిపిఎం నిరసన



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 13**:టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ భారాలు తక్షణమే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. భోగి పురస్కరించుకొని బి.ఎన్.ఆర్ నగర్ లో భోగి మంటలు వేసి విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో టిడిపి జనసేన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కరెంటు చార్జీలు పెరిగితే బాదుడే బాదుడు అని ఉపన్యాసాలు ఇచ్చారని, స్మార్ట్ మీటర్లు పెడితే తగలబెట్టడానికి నేను ముందు ఉంటాను అనే లోకేష్ చేసిన ప్రకటనని గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చి 16 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాలు మోపడం సరైనది కాదన్నారు. స్మార్ట్ మీటర్ల పెట్టడం వల్ల ప్రజల మీద మరింత అధికంగా భారం పడటంతో పాటు గ్రామాలు అంధకారంలోకి నడతాయన్నారు. ఈ ఏడాదిలో సంక్రాంతి కానుకగా కరెంటు చార్జీలు పెంచడం దుర్మార్గం అన్నారు. విద్యుత్ భారాలను, స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో పి.నాగమణి, జి నాగరాజు, జీ లక్ష్మీనారాయణ, సిహెచ్ రాము, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# ఇస్రో సైంటిస్ట్ గా కొయ్యూరు యువతి

- అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 13:** శ్రీహరికోట లో గల ఇస్రో సైంటిస్టుగా మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన యువతి మావూరు మణి జ్యోతి నియమితులయ్యారు. రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన మావూరు నాగేశ్వరరావు, పద్మ దంపతులకు రెండో సంతానంగా ఉన్న మణి జ్యోతి విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో బీటెక్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేశారు. విద్యాభ్యాసంలో తొలి నుండి ఉత్తమ ప్రతిభ కనబరుచుతున్న మణి జ్యోతి 2023 వ సంవత్సరంలో ఇస్రోలో టెక్నికల్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుచుతున్న మణి జ్యోతి 2024 వ సంవత్సరం సెప్టెంబర్ లో ఇస్రో ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్లో సైంటిస్టుగా పదోన్నతి పొందారు. మణి జ్యోతి ఇస్రో సైంటిస్ట్ గా పదోన్నతి పొందడంపై మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు ఆమెను అభినందనలతో ముంచెత్తుతున్నారు. కాగా మణి జ్యోతి సోదరుడు మావూరు శివ కూడా ఉద్యోగ రీత్యా ఉన్నత స్థితిని సాధించారు.

# మండలంలో ఘనంగా భోగభాగ్యాల 'భోగి'



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి13:** సోమవారం తెల్లవారుజాము నుండి మండలమంతా భోగి మంటలతో సాంప్రదాయ పండగ కళ తులతూగినట్టయింది. మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు తెల్లారి జామునే మేల్కొని, భోగిమంటలతో సందడి చేసి, తమకు భోగభాగ్యాలు కలగాలని అర్థించారు. కొన్ని గ్రామాలలో యువతీ యువకులు డాన్స్, ముగ్గుల పోటీలతో సందడి చేశారు. మండలంలోని మంప, తుమ్మలబంధ గ్రామాలలో మాజీ ఎంపీటీసీ బి. శివరామరాజు చొరవతో స్థానికులు ఆగూరు సత్తిబాబు, గాం అప్పలకొండ, ఇంగువ విజయచంద్ర భూపాల్ తదితరుల ఆర్థిక సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కాగా మండల కేంద్రమైన రాజేంద్రపాలెం తో పాటు మండలంలోని రోడ్డు పాయింట్ గ్రామాల్లోని ఫ్యాన్సీ, బట్టల దుకాణాలు కొనుగోలుదారులతో భోగి రోజు కిటకిటలాడాయి. అలాగే ఈ ఆదివారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం వారపుసంత అతి రద్దీగా మారిపోయింది. కొంతమంది యువతీ యువకులు దగ్గరలోని రాజవొమ్మంగి, కృష్ణదేవిపేట, నర్సీపట్నం తదితర ప్రాంతాలకు సినిమాలకు వెళ్తూ తమదైన రీతిలో సందడి చేస్తున్నారు. అయితే గ్రామాలలో హరిదాసు, గంగిరెద్దులు కానరాకపోవడంతో సంక్రాంతి కళ కొద్దిగా లోపించిందని కొంతమంది విచారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా పండగ సందర్భంగా గ్రామాలలో జూదాలు నిర్వహించకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

# నేర నియంత్రణకు డ్రోన్స్ పర్యవేక్షణ








విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి. 13 :విజయనగరం పట్టణంలో పండగ సందర్భంగా నేరాలను

● విజయనగరం వన్ టౌన్ సి.ఐ ఎస్.శ్రీనివాస్

నియంత్రించుటకు డ్రోన్స్ వినియో గించి, పర్యవేక్షణ చేస్తున్నట్లుగా వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్ జనవరి 13న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో పట్టణంలో నేరాలను నియంత్రించుటకు విజిబుల్ పోలీ సింగ్ చేపట్టామన్నారు. విజిబుల్ పోలిసింగులో భాగంగా రద్దీ ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసేం దుకు, నేరాలను నియంత్రించుటకు డ్రోన్స్ వినియోగించామన్నారు. డ్రోన్స్ సహకారంతో పట్టణంలో ట్రాఫిక్ రెగ్యులేట్ చేయడంతో పాటు నేరాలు నియంత్రించుటకు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టేందుకు, రద్దీ ప్రాంతాల్లో డ్రోన్స్ ను పంపి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని వన్ టౌన్ సిఐ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపైన నిఘా పెట్టేందుకు, ప్రజాశాంతికి భంగం కలిగించే వారిపైన, ఓపెన్ డ్రింకింగ్ చేసే వారి పైన డ్రోన్స్ ని పంపి, వారి చట్ట వ్యతిరేక చర్యలు నియంత్రిస్తున్నామన్నారు.నేర నియం త్రణలో సాంకేతికతను, డ్రోన్స్ వినియోగిస్తూ నేరాలను



నియంత్రించేందుకు చర్యలు చేపడు తున్నట్లుగా వన్ టౌన్ సీ ఐ ఎస్.శ్రీనివాస్ తెలి పారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఎస్సైలు నరేష్, సురేంద్ర నాయుడు, ప్రసన్న కుమార్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగు నిర్వహించారు.

## శ్రీశ్రీశ్రీ దానప్పతల్లి అమ్మవారి చీరల పంపిణీ





స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 13 :
జీ.వీ.ఎం.సీ. 87 వార్డు పరిధిలో గల వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ దుగపు వానిపాలెం గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ దానపతల్లి అమ్మవారి చీరల పంపిణీ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యం లో జరిగింది అమ్మవారికి ప్రతి సంవత్సరం భోగి రోజు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుం దని ఆల కమిటీ తెలిపింది సంవత్సరం మొత్తం మీద వచ్చే చీరలను సుమారుగా 735 చీరల ను భక్తులకు పేద ప్రజలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమి టీ సభ్యులు పాల్గొని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న దుగ్గపు వెంకట అప్పారావు, ప్రగడ అప్పల నరసింహులు, బొడ్డ సన్యాసిరావు, సరళన రమణ ప్రగడ శ్రీను, దుగ్గ పు దానప్పలు, గోనప సన్యాసి నాయుడు అ ప్పిని సన్యాసిరావు, దాకా కొండలరావు, దుగ్గ పు నరసింహమూర్తి, దుగ్గపు నర్సింగ్ రావు, ప్రగడ గోవిందరాజులు,కెవి నారాయణ, పూడి గోపీనాథ్, దాకా కృష్ణ, దాక సత్తిబాబు, మల్ల సూరిబాబు, గున్న రామారావు, ప్రకాష్, అప్పిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## జనసేన ఆధ్వర్యంలో వల్సంపేటలో భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు....







నాతవరం పెన్ పవర్ (జనవరి 13): మండలంలో గల వల్సంపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని మండల జనసేన పార్టీ నాయకులు ప్రగడ కృష్ణబాబు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు. గ్రామంలో మహిళలు అధిక సంఖ్యలో సుమారు 230 మంది ముగ్గుల పోటీలో పాల్గన్నారు. ఈ ముగ్గుల పోటీలో కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర పాల్గని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్న ప్రగడ కృష్ణబాబుని అభినందించారు. అనంతరం ముగ్గుల పోటీ విజేతలకు ప్రథమ బహుమతి పది తులాల వెండి, రెండవ బహుమతి ఐదు తులాల వెండి అందజేశారు. పోటీల్లో పాల్గన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే మకర సంక్రాంతి రోజున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త వెలగా కృష్ణారావు, నాయకులు యడ్ల శివ.కే.వరహాలబాబు,చిన్న, ఆకాశం,మల్లాది శ్రీను పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పులి సంచారం పై ప్రజలను అప్రమత్తం చేసిన ఫారెస్ట్ అధికారులు





గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 13: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ ఘాట్రోడ్లో పులి సంచరిస్తున్న నేపథ్యంలో ఆర్ వి నగర్ రేంజ్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఘాట్ రోడ్ లోని పరిసర గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా తిరగవద్దు అని సూచిస్తున్నారు.సపర్ల,సపర్ల కొత్తూరు, చట్రాయిపల్లి,సువ్వ పల్లి,పనసల బంధ గ్రామాలలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పర్యటించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రీమెలా వీరభద్రం, పి.రాజ్ కుమార్, జి.శ్రీనివాస్ కుమార్, బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## అంధుల మహిళా క్రికెట్ టోర్నమెంట్ లో ఆంధ్ర శుభారంభం

51 పరుగుల తేడాతో న్యూఢిల్లీ మీద ఆంధ్ర జట్టు విజయం



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ విశాఖపట్నం, జనవరి 13 :కేరళ రాష్ట్రం కొచ్చిన్ లో జరుగుతున్న అంధుల జాతీయ స్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ లో న్యూఢిల్లీ జట్టుపై ఆంధ్ర జట్టు విజయం సాధించి టోర్నీ శుభారంభం చేసింది. పోటీలలో భాగంగా సోమవారం మొదటి లీగ్ మ్యాచ్ ఆంధ్ర – న్యూ ఢిల్లీ రాష్ట్ర జట్ల మధ్య జరిగింది. ఆంధ్ర మహి ళల టీం టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచు కుంది. 20 ఓవర్లలో 142/8 స్కోర్ చేశారు. ఇందులో టాప్ స్కోరర్ గా రవని 24, రమ్య 20 నిలవడం జరిగింది. 143 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ జట్టు 92 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. దీంతో 51 పరుగుల తేడా తో న్యూఢిల్లీ మీద ఆంధ్ర జట్టు విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఆల్ రౌండ్ పర్ఫామెన్స్ చేసిన రమ్య అందుకున్నారు.


## అల్లూరి జిల్లా చింతపల్లి ఏఎస్పీగా నవ జ్యోతి మిశ్రా నియామకం



స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 13:అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి అసిస్టెంట్ పోలీస్ సూపర్డెంట్ (ఏఎస్పి) గా రాష్ట్ర ప్రభుత్వం నవజ్యోతి మిశ్రా (ఐపిఎస్)ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం గ్రే హ్యాండ్ కమాండర్ గా ఆయన బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2021 బ్యాచ్ కు చెందిన నవజ్యోతి మిశ్రా కు చింతపల్లి ఏఎస్పి గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా ఆయనను చింతపల్లి బదిలీ చేశారు.బీహార్ రాష్ట్రానికి చెందిన ఈయన జవహర్ లాల్ యూనివర్సిటీ న్యూఢిల్లీలో ఎకనామిక్స్ లో రీ చెర్చ్ చేస్తున్నారు.ఆయన ఎంఏ ఎకనామిక్స్ చదివారు.

## భోగి సంక్రాంతి ప్రజలకు పండ్లు,బియ్యం పంపిణీ

ఎర్నిదుర్గా నగర్ సేవా సంఘం గత 20 ఏళ్లుగా నిర్వహిస్తు వస్తున్న ఆచారం





స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 13: సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా ఆరిలోవ 13 వ వార్డులో వెర్నిదుర్గ సేవా సంఘం ఆధ్వర్యంలో 200 మంది పేదలకు బియ్యం పండ్లు 30 రూపాయలు నగదు,పంపిణీ చేశారు.గ్రామ సంఘము అధ్యర్యంలో గత 20 సంవత్సరాలు నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం లో 13 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కెల్లా సత్యనారాయణ.13 వార్డు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి, బియ్యం పంపిణీ చేశారు. 13వార్డు జనసేన నాయకులు ప్రసంగి వాసు,టీడీపీ సీనియర్ నాయకులు, పి.ఐ.బాలరాజు, ఓశెట్టి గురుమూర్తి, తూర్పు నియోజకవర్గం %బాజ%,సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, 13వార్డు టీడీపీ,ఓశెట్టి పైడిరాజు, గ్రామ అధ్యక్షులు బత్తినవెంకటసత్యనారాయణ. బాగ్య రాజు. బండి పైడ్రాజు. పితానా శ్రీనివాసరావు.మహేష్ నాగేష్, అప్పారావు, రాము,కొల్లి పైడిరాజు, సింగంశెట్టి సత్యనారాయణ, భుజంగరావు తదితరులు పాల్గున్నారు,

# కోడి పందాలకు సర్వం సిద్ధం



**రాజమండ్రి, భీమవరం, జనవరి 13, పెన్ పవర్:** సంక్రాంతి అంటే వెంటనే గుర్తుకొచ్చేది కోడి పందేలు?! ఉభయ గోదావరి జిల్లాలతో సహా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. లక్షలు కాదు కోట్లలోనే డబ్బులు చేతులు మారే అవకాశం ఉంటుంది.కోడి పందేలకు పెట్టింది పేరు ఉభయ గోదావరి జిల్లాలు?! కృష్ణా, గుంటూరు జిల్లాలో మోస్త?రుగా జరుగుతాయి. ఇతర జిల్లాల్లో అక్కడక్కడ జరుగుతాయి. అయితే కోడి పందేలపై రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. కోడి పందేలాను అడ్డుకోవాలని స్పష్టం చేసింది.ఓవైపు హైకోర్టు ఆంక్ష?లెన్ని ఉన్నా కోడి పందేలు జోరు మాత్రం తగ్గటం లేదు. పందెంరాయుళ్లు తగ్గేదే లేదనంటూ అడుగులు వేస్తున్నారు. అడపాదడపా పోలీసులు హడావుడి చేసినప్పటికీ?. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులే రంగంలోకి దిగడంతో ఈసారి కూడా కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. ఒకప్పుడు సరదాగా మొదలైన పందేలు? ఇప్పుడు ఏకంగా ఒక వ్యాపారంగా మారాయని చెప్పొచ్చు. ఈ పందేలు ఆడేందుకు బలంగా ఉన్న కోళ్లను ఎంపిక చేస్తున్నారు. కొన్ని నెలల ముందునుంచే వాటికి పౌష్టికాహారం పెట్టి పందేల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నారు.తూర్పు గోదావరి జిల్లాలో మురమళ్ల, కాట్రేనికోన, వేట్లపాలెం, పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, వెంప, సీసలి, దుంపగడప ప్రాంతాలు కోడి పందేలకు పేరు పొందాయి. అయితే ఇవి కాకుండా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కోడిపందేలా జరుగుతాయి. పెద్ద వాటిల్లో రోజుకు 20 నుంచి 30 పందేలు జరిగితే? గ్రామాల్లో జరిగే చిన్న వాటికి లెక్క ఉండదు. సంక్రాంతి మూడు రోజుల పాటు జరిగే వేలాది కోడి పందాలకు కోడి పుంజులు అవసరమవుతాయి.

**ఈ జాతి కోళ్లదే హవా?**

కాకి, నెమలి, డేగ, పచ్చకాకి, కేతువ వంటి జాతి కోళ్లు పందేల్లో కాలు దువ్వనున్నాయి. వీటి హవానే ఏళ్ల నుంచి కొనసాగుతుంది. ఈ సారి కూడా ఈ జాతి కోళ్లదే హవా కొనసాగుతుందని పందెం రాయుళ్లు అంచనా వేస్తున్నారు. అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో సొంతంగా కోడి పుంజులను మేపడం, వాటికి పందేలను నేర్పడం వంటివి చేస్తారు.ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్న కోడి పుంజులు సరిపోగా? ఇతర ప్రాంతాల నుంచి కోడి పుంజులను తెప్పిస్తారు. కోడిపందేల్లో రంగంలోకి దింపే భీమవరం బ్రీడ్ పుంజులకు గిరాకీ ఎక్కువగా ఉంటుంది. సంక్రాంతి కోడి పందేల కోసం ఉండి, ఆకివీడు, చెరుకుమిల్లి, చినమిరం, కాళ్ల, కోనసీమలోని అమలాపురం, లంక, మండపేట, రామచంద్రపురం, పెద్దాపురం తదితర ప్రాంతాల్లో భీమవరం బ్రీడ్ కోడిపుంజుల పెంచుతున్నారు. వీటి పెంపకంతో గోదావరి జిల్లాల్లో వందలాది మంది ఉపాధి కూడా పొందుతున్నారు.కోళ్ల పందేల కోసం బరుల ఏర్పాటు కోసం ఒక ప్రాంతాన్ని నిర్వాహకులు ఎంపిక చేస్తారు. అందులో ఒరిని ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహిస్తుంటారు. ఈ పందేల్లో గెలిచిన వారి నుంచి కొంత నగదును వసూలు చేస్తుంటారు. ఇదే కాకుండా ఈ పందేలు ఆడటానికి, చూడటానికి వచ్చిన వారి నుంచి కూడా టోకెన్లు పెట్టి మరి కొంత నగదు వసూలు చేస్తారు.పందేలు జరిగే ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాటు చేసి వాహనదారుల నుంచి డబ్బులు తీసుకుంటారు. ఇలా పందేలు నిర్వహించడం వల్ల ప్రజల నుంచి వివిధ రూపాల్లో భారీగా నగదు వసూలు చేస్తున్నారు.

**కోట్లల్లోనే ?!**

కోళ్ల పందేలను సంక్రాంతి పండుగ లక్ష్యంగానే నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా గంటల వ్యవధిలోనే లక్షలకు లక్షలు చేతులు మారుతుంటాయి. పందెం కోళ్లపై పెట్టుబడి ఆదాయం రెండింతలు అవుతుంది. దీంతో చాలా మంది ఈ పందేలను కాయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఇలా సంక్రాంతి సీజన్‌లో కోడి పందేలా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇప్పటికే బరులు ఏర్పాటు చేశారు. మొత్తం మీద కోడి పందేల్లో కోట్ల రూపాయాలు చేతులు మారుతాయి.ఈ పందేలను చూడటానికి ఎక్కడెక్కడి నుంచో జనం భారీగా తరలివస్తుంటారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలతో పాటు హైదరాబాద్, బెంగళూరు, కర్ణాటక, చెన్నై తదితర ప్రాంతాల నుంచి కూడా ఈ పందేలను చూడటానికి వస్తుంటారు. సామాన్యులతో పాటు రాజకీయ, సినీ, వ్యాపార, ఎన్ఆర్ఐలతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అనేక మంది వస్తుంటారు. వీరు కూడా పందేలు కాయడానికి ఆసక్తి చూపుతారు. ముఖ్యంగా సంక్రాంతి పండుగ రోజులనే లక్ష్యంగా చేసుకుని ఈ వ్యాపారం జోరుగా కొనసాగుతోంది.కోళ్ల పందేలు జరగకుండా ఆపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో కోడి పందేల కోసం వందల కొలది బరులు సిద్ధం చేశారు. రాజకీయ ప్రముఖులు రంగంలోకి దిగడంతో పోలీసులు కూడా చేతులెత్తేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అక్కడక్కడ బరులపై దాడులు చేసినట్లు పోలీసులు హడావుడి చేస్తున్నారు. ఏదీ ఏమైనా ఈ సారి కూడా కోళ్ల పందేల్లో కోట్ల రూపాయలు చేతులు మారుతాయని అంచనా వేస్తున్నారు?!

# ఏపీలో రోడ్లకు మహర్దశ

**ఒంగోలు, జనవరి 13, పెన్ పవర్:** సంక్రాంతికి నగరాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలకు సొంతూళ్లకు వెళ్తుంటారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఏపీకి భారీగా తరలివస్తుంటారు. ప్రజల ప్రయాణాల సజావుగా సాగాలంటే ముఖ్యంగా రోడ్డులు సవ్యంగా ఉండాలి. గత ఐదేళ్లలో ఏపీలో రోడ్ల పరిస్థితి అంతగా బాగాలేదు. ఎక్కడ చూసిన గుంతల రోడ్లే దర్శనం ఇచ్చేవి. అసెంబ్లీ ఎన్నికల్లో రోడ్ల సమస్య కూడా కీలక పాత్ర పోషించింది. సంక్షేమంపై దృష్టి పెట్టిన గత ప్రభుత్వం...రోడ్ల మరమ్మత్తులను మరిచింది. దీంతో గుంతల రోడ్లలో ప్రయాణాలు చేయలేక ప్రజలు నానాఅవస్థలు పడేవారు. ఏపీని గుంతల రాజ్యం చేశారని...కూటమి పార్టీలు విమర్శలు చేస్తూ, తాము అధికారంలోకి వస్తే రహదారులను నిర్మిస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు...ఇప్పుడు రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాయి. సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చే వాళు రోడ్లు బాగోలేదని ఫిర్యాదులు చేయకూడదని సీఎం చంద్రబాబు సైతం అధికారులను ఆదేశించారు.ఏపీలో రోడ్లను నిర్మాణం, విస్తరణ చేపట్టేందుకు రూ.4593 కోట్లతో పనులు ప్రారంభించారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు రోడ్ల గుంతలకు శరవేగంగా మరమ్మత్తులు చేస్తు?న్నారు. కొన్ని చోట్ల కొత్త రోడ్లు వేస్తున్నారు. రాష్ట్రంలో యుద్ధప్రాతిపదికన గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. గుంతలు పూడ్చడంతో వాహనదారులకు కొంత ఉపశమనం కలిగిస్తోంది. 2025-2026 ఆర్థిక సంవత్సరం నుంచి 2029-2030 వరకు ఐదేళ్లలో 40,178 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మించాలని ఇంజినీర్లు అంచనా వేశారు. ఇందుకు రూ.43,173 కోట్ల వ్యయం అవుతుందని ఇంజినీర్లు అంచనా వేశారు.

రూ.242 కోట్లతో ఆదోని బైపాస్ రోడ్డు

రూ.245 కోట్లతో దోర్నాల కుంట జంక్షన్ రోడ్డును 2 లైన్ల రోడ్డుగా విస్తరణ

రూ.601 కోట్లతో సంగమేశ్వరం- నల్లకాలువ, వెలుగోడు- నంద్యాల రోడ్లను 2 లైన్లుగా విస్తరణ

రూ.160 కోట్లతో 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ తాడిపత్రి బైపాస్ రోడ్డు

రూ.135 కోట్లతో మైదుకూరు-ముదిరెడ్డిపల్లి రోడ్డును 2 లైన్ల రోడ్డుగా విస్తరణ

రూ.1,321 కోట్లతో వేంపల్లి చాగలమర్రి సెక్షన్ విస్తరణ

రూ.394 కోట్లతో దావులపల్లి- మల్లపాలెం రోడ్డును 2 లైన్ల రోడ్డుగా విస్తరణ

రూ.369 కోట్లతో జీలుగుమిల్లి- బుట్టాయగూడెం ‌ ఎల్ఎన్డీ పేట-పట్టిసీమ రోడ్లను 2 లైన్లుగా విస్తరణ

రూ.882 కోట్లతో కొండమోడు- పేరేచెర్ల రోడ్డును 4 లైన్లుగా విస్తరణ

రూ.244 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ పాడేరు బైపాస్ రోడ్డు

ఏపీలో దశాబ్దాలుగా రోడ్ల సౌకర్యానికి నోచుకోని గ్రామాలకు నూతన రహదారుల నిర్మాణాలు మొదలయ్యాయి. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన-4లో ఈ గ్రామాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ప్రాథమికంగా

685 గ్రామాలను గుర్తించారు. నాలుగేళ్లలో ఈ గ్రామాల్లో తారు రోడ్లు నిర్మించి సమీపంలో ప్రధాన రహదారులకు అనుసంధానించనున్నారు. పీఎం గ్రామీణ సడక్ యోజన-3 మార్చి నెలాఖరుతో ముగియనుంది. ఈ పథకం కింద నాలుగో దశలో చేపట్టనున్న పనులకు డీపీఆర్ లు సిద్ధం చేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. 500 కంటే ఎక్కువ జనాభా గల మైదాన ప్రాంతాలు, 200 కంటే ఎక్కువ జనాభా ఉండి వెనుకబడిన ప్రాంతాలు, 100 కంటే ఎక్కువ జనాభా కలిగి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కొత్తగా తారు రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు.ఏపీలో పీఎంజీఎస్వై-4 తొలి దశలో చేపట్టే పనుల కోసం జనవరి నెలాఖరులోగా డీపీఆర్‌లు సిద్ధం చేసి కేంద్రం ఆమోదానికి పంపనున్నారు. రాష్ట్రంలో ప్రాథమికంగా గుర్తించిన 685 గ్రామాల్లో మొదటి విడతలో 150 గ్రామాల్లో నూతన రోడ్లు నిర్మించనున్నారు. గ్రామాల్లో ప్రస్తుత రోడ్ల పరిస్థితిని ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నారు.

# పైప్ ద్వారా గ్యాస్

**తిరుపతి, జనవరి 13, పెన్ పవర్:** ధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కోస్టల్ ఏరియా ఉండడం ఓ వరమన్నారు సీఎం చంద్రబాబు నాయడు. ఆ కారణంగానే.. రాష్ట్రంలో గ్యాస్ ఉత్పత్తి భారీ ఎత్తున ఉందని అన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి పెద్దఎత్తున ఉన్నా, వినియోగంలో ఇంకా వెనుకబడి ఉన్నామని అన్నారు. తిరుచానూరు నుంచి రాష్ట్రంలో ఇంటింటికి సహజవాయువు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఆ తర్వాత గ్యాస్ కంపెనీ ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ.. అనేక అంశాల్లో ప్రభుత్వ ఆలోచనల్ని వెల్లడించారు.తొలుత తిరుచానూరుకు చెందిన శరవణ్ అనే లబ్ధిదారుడి ఇంట్లో స్వయంగా టీ పెట్టిన సీఎం చంద్రబాబు.. రాష్ట్రంలో విస్తారమైన సహజ వనరులున్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి అనుకుంటున్నట్లు తెలిపారు. ప్రథమ్ థింక్ గ్యాస్ సీఎన్జీ వాహనాలను ప్రారంభించారు. రాష్ట్రంలో చాలా తక్కువ వినియోగంలో ఉన్న గ్యాస్ వాడకాన్ని రానున్న రోజుల్లో.. వివిధ పథకాలతో భారీగా పెంచేందుకు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలియజేశారు.కాలుష్యరహిత సమాజం కోసం అంతర్జాతీయంగా ఎంతో కృషి జరుగుతుందన్న సీఎం చంద్రబాబు.. తామ ప్రభుత్వం సైతం 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో హైడ్రోజన్ ఉత్పత్తులను.. ఏపీ నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని గోదావరి బేసిన్ నుంచే 40 శాతం గ్యాస్ లభిస్తుందని తెలిపారు. ఇంటింటికి గ్యాస్ సరఫరా కోసం గతంలోనే ఆలోచనల చేసినట్లు తెలిపిన సీఎం చంద్రబాబు.. 2014-19 మధ్య కొన్ని ప్రణాళికల్ని రచించినట్లు తెలిపారు. ఇంటింటికి గ్యాస్ కోసం 5 కంపెనీలను సంప్రదించినట్లు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రయత్నాలు

చేస్తున్నట్లు తెలిపిన సీఎం.. ప్రతీ ఇంటికి పైప్ లైన్ ద్వారా స్వచ్ఛమైన గ్యాస్ అందిస్తామని హామీ ఇచ్చారు."నాడు దీపం 1 ద్వారా ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చాం. నేడు దీపం 2 ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. మరొక్క అడుగు ముందుకు వేసి, 24 గంటలు గ్యాస్ సరఫరా అయ్యేలా, నేరుగా పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. తిరుచానూరులో ఇంటింటికి నేచురల్ గ్యాస్ సరఫరాను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. వాణిజ్య వాహనాలు, ఆటో రిక్షాలు, సీఎన్జీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుతుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. భవిష్యత్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని స్పష్టం చేశారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకం ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ వల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు. రాష్ట్రంలో 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. హైవేలు, సముద్రతీరం, పోర్టులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 5 కంపెనీలను సంప్రదించామన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర కోసం పనిచేస్తున్నామని సీఎం వివరించారు.ఏజీడపీ... 'థింక్ గ్యాస్' పేరిట కింద పైపుల ద్వారా గృహాలు, పరిశ్రమలకు నేరుగా నేచురల్ గ్యాస్ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మద్దతుతో తిరుపతితో పాటు రాయలసీమలోని మరో మూడు జిల్లాల్లో ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 25 సంవత్సరాల లైసెన్స్ పొందింది. ఈ సంస్థ గృహ వినియోగదారులు, పారిశ్రామిక యూనిట్లు, వాహన యజమానులకు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (అఔఉ) సరఫరా చేస్తుంది.డీపీఎన్జీ పర్యావరణ అనుకూలమైంది. అలాగే తక్కువ ఖర్చుతో ఎల్పీజీకి ప్రత్యామ్నాయం. ఎల్పీజీ సిలిండర్ల మాదిరిగా కాకుండా, డీపీఎన్జీ పైప్‌లైన్‌ల ద్వారా ప్రతి ఇంటికి నేరుగా గ్యాస్ సరఫరా చేస్తారు. ఎల్పీజీతో పోలిస్తే రవాణా ఖర్చులు తగ్గుతాయి. వినియోగదారులకు సురక్షితమైన, అనుకూలమైన గ్యాస్ సరఫరా చేయొచ్చని నిర్వాహికులు అంటున్నారుతిరుపతి పర్యటన పూర్తిచేసుకున్న సీఎం చంద్రబాబు....తన స్వగ్రామమైన నారావారిపల్లెకు బయలుదేరి వెళ్లారు. మూడు రోజుల పాటు తన కుటుంబ సభ్యులతో కలిసి తన స్వగ్రామంలో సీఎం చంద్రబాబు సంక్రాంతి వేడుకల్లో పాల్గొంటారు. నారావారిపల్లెలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరితోపాటు, ఆయన కుమారుడు మంత్రి నారా లోకేశ్, ఆయన భార్య బ్రాహ్మణి, మనవుడు దేవాన్ష్ నందమూరి కుటుంబ సభ్యులు సైతం ఇప్పటికే నారా వారి పల్లెకు చేరుకున్నారు.

## ఆత్రేయపురంలో బోట్ రేసింగ్

**కాకినాడ, జనవరి 13, పెన్ పవర్:** ఏపీలో సంక్రాంతి జోష్ మామూలుగా లేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తొలి సంక్రాంతి కావడంతో అధికార కూటమి నేతలు కొత్త విన్యాసాలకు తెరలేపుతున్నారు. కేరళ అందాలను సొంత చేసుకున్న కోనసీమలో....కేరళ తరహాలో పడవ పోటీలు నిర్వహించారు. ఏపీలో సంక్రాంతి జోష్ మామూలుగా లేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తొలి సంక్రాంతి కావడంతో అధికార కూటమి నేతలు కొత్త విన్యాసాలకు తెరలేపుతున్నారు. కేరళ అందాలను సొంత చేసుకున్న కోనసీమలో....కేరళ తరహాలో పడవ పోటీలు నిర్వహించారు. కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురంలో పడవ పోటీలు ప్రత్యేకంగా నిలిచాయి. వీటితో పాటు స్విమ్మింగ్ పోటీలు కూడా నిర్వహించారు.మినీ కేరళగా పేరొందిన కోనసీమ జిల్లా ఎప్పుడూ ప్రత్యేకంగానే నిలుస్తోంది. అక్కడి ప్రజలు, నేతలు వేడుకల్లో తమ ప్రత్యేకతను చాటుకుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లో సంక్రాంతి పండుగ అద్భుతంగా నిర్వహిస్తారు. ఈ పండుగను పురస్కరించుకుని అనేకనేక కొత్త కొత్త ఆలోచనలతో వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ అందాలకు మాత్రమే కాదు, కేరళ సంప్రదాయ క్రీడలను సైతం వారసత్వంగా నిర్వహిస్తామని అక్కడి ప్రజా ప్రతినిధులు అంటున్నారు.కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు ఆధ్వర్యంలో ఆత్రేయపురంలో కేరళ తరహా పడవ పోటీలు జరిగాయి. దీంతో పాటు స్విమ్మింగ్ పోటీలు కూడా జరిగాయి. ఆత్రేయపురం మండలంలోని బొబ్బర్లంక మధ్య డెల్టా ప్రధాన పంట కాలువలో ఈ పోటీలు అంగరంగవైభవంగా జరిగాయి. వీటిని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.మూడు రోజుల పాటు జరిగే సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫి సంక్రాంతి సంబరాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ ట్రోఫి ఉత్సవాలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పావురాలను ఎగురవేసి ప్రారంభించారు. స్విమ్మింగ్ పోటీలను ఎంపీ గంటి హరీష్ మాధుర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆత్రేయపురం రోడ్డు నుంచి అధిక సంఖ్యలో మహిళలు రంగవల్లులతో తమ నైపుణ్యానికి అద్దం పట్టారు. పతంగి పోటీల్లో తమ పతంగులను ఎగురవేశారుప్రతి ఏటా ట్రోఫి పోటీలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. పోటీల్లో విజేతులకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బహుమతులు అందజేశారు. అమెరికా నుంచి సంక్రాంతి పండుగకు స్వదేశానికి వచ్చిన 70 ఏళ్ల పైబడిన వృద్ధురాలు స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది

## కొలికపూడి సంగతేంటీ...


**విజయవాడ, జనవరి 13, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ. ప్రాంతీయపార్టీ కావడంతో అధినేత ఆగ్రహానికి గురి కాకూడదని ఎవరైనా భావిస్తారు. కానీ ఈ టర్మ్ లో మాత్రం ఎమ్మెల్యేలు మాత్రం నోరు జారిపోతున్నారు. తాడిపత్రిలో షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రతి రోజూ ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు చేసి కూటమి పార్టీలకు తలనొప్పిగా తయారయ్యారు. మూడు పార్టీల్లోనూ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎమ్మెల్యేలు సృష్టిస్తున్నారు. కానీ అధినాయకత్వం ఏ చర్యలు తీసుకోలేకపోతుంది. ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి ఆ పార్టీ లైన్ కు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జనసేనలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానానాజీ ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటున్నారు. ఇక టీడీపీలో కృష్ణాజిల్లాలోని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కూడా అంతే. ఆయనను కట్టడిచేయడం ఎవరి వల్ల కావడం లేదు. తొలిసారి గెలిచిన కొలికపూడి శ్రీనివాసరావు సొంత పార్టీ నేతలను ఇబ్బంది పెడుతున్నారు. అమరావతి రాజధాని ఉద్యమంలో పాల్గొని చంద్రబాబుకు దగ్గరై కొలికపూడి శ్రీనివాసరావు తిరువూరు టిక్కెట్‌ను సంపాదించారు. చివరకు సీనియర్ నేతలు జవహర్‌ను కూడా పక్కన పెట్టి కొలికపూడికి చంద్రబాబు టిక్కెట్ ఇచ్చారు. కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే అయిన వెంటనే తన వైఖరిని పూర్తిగా మార్చారు. సొంతపార్టీ నేతలనే వేధింపులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. తిరువూరు నియోజకవర్గంలో ఒక ఇంటిని కూల్చివేయడానికి తానే కుర్చీ వేసుకుని కూల్చేందుకు చేసిన ప్రయత్నం కూడా విమర్శలకు దారి తీసింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొలికపూడి శ్రీనివాసరావును పిలిచి క్లాస్ పీకినట్లు వార్తలు వచ్చాయి. ఇక ఇటీవల కొలికపూడి కమ్మ సామాజికవర్గం నేతలపై చేసిన వ్యాఖ్యలు పెద్దదుమారమే రేపాయి. తిరువూరులో తక్కువ శాతం ఉన్న కమ్మ సామాజికవర్గం నేతల ఆధిపత్యం ఏంటని ఆయన బహిరంగంగానే ప్రశ్నించారు. అన్నిపదవులు, ప్రధానమైనవన్నీ కమ్మవారికే కావాలంటే ఎలా? అని ప్రశ్నించారు. టీడీపీ గెలుపునకు కారణమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవులు ఎలా వస్తాయని, కమ్మోళ్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని కూడా ఆయన గట్టిగా కృష్ణా జిల్లాలో ప్రశ్నించడంతో ఆయన వైఖరిపై తెలుగుదేశంపార్టీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. కొలికపూడి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విషయాన్ని తిరువూరులోని ముఖ్య నేతలతో పాటు కమ్మ సామాజికవర్గం నేతలు కూడా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. లోకేష్ కూడా ఆయన వైఖరిని తప్పుపట్టినట్లు చెబుతున్నారు. తాజాగా తిరువూరు నియోజకవర్గంలోని గొపాలపురంలో ఒక రహదారికి సంబంధించి ఇరువర్గాల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తలదూర్చారు. వారిలో ఒక వర్గానికి అండగా నిలబడ్డారు. అయితే ఎమ్మెల్యే కొలికపూడి తమను కొట్టి అవమానపర్చారంటూ భూక్యా చంటి పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వైసీపీ వార్డు సభ్యురాలిగా ఉన్న భూక్యాచంటిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన గొడవలో ఎమ్మెల్యే తలదూర్చి పార్టీకి తలనొప్పిగా మారారంటున్నారు. అయితే భూక్యాచంటికి ప్రమాదం తప్పిందని వైద్యులు చెప్పారు. దీనిపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు అందింది. ఈ వివాదానికి సంబంధించి కొలికపూడి నుంచి వివరణ తీసుకోవాలని చంద్రబాబు పార్టీనేతలను ఆదేశించారు. మొత్తం మీద ఎమ్మెల్యే కొలికపూడి పార్టీకి తలనొప్పిగా తయారయ్యారు. ఆయనకు ఎన్నిసార్లు చెప్పినా ఆగేట్లు లేదని, ఆయనను వదిలించుకోవడమే మేలన్న అభిప్రాయం పార్టీ అధినాయకత్వంలో మొదలయిందంటున్నారు.

## నారావాలిపల్లెలో సంక్రాంతి సంబరాలు

## పాల్గొన్న సీఎం చంద్రబాబు కుటుంబం

**నారావారిపల్లె: పెన్ పవర్:** నారావారిపల్లెలో సీఎం కుటుంబ సభ్యులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్ఆరు. సీఎంచంద్రబాబు,కుటుంబ సమేతంగా పండుగ కార్యక్రమాల్లో పాలు పంచుకున్ఆరు. నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి ముగ్గుల పోటీలను ఆసక్తిగా తిలకించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇచ్చారు. .

## యధేచ్ఛగా కొనసాగిన కోడిపందెలు



**హైదరాబాద్ పెన్ పవర్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏపీలో కోడి పందేలు జోరుగా సాగుతున్నాయి. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని సూరంపల్లి, రామవరప్పాడు, అంపాపురంలో, ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో కోడి పందేలను నిర్వహిస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెదఅమిరంలో కోడి పందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ప్రారంభించారు. కోడి పందేలను చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

## రెండు గుడిసెలు దగ్ధం

**హైదరాబాద్ పెన్ పవర్:** సోమవారం ఉదయం శ్రీశైలం సమీపంలోని శిఖరేశ్వరం వద్ద ఉన్న రెండు చెంచు ల గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గుడిసెలలో ఒక్కసారిగా చెలరేగిన మంటలకు క్షణాల్లో రెండు గుడిసెలు ఆహుతైయాయి. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ, అటవీశాఖ సిబ్బంది, ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం అందజేశారు. సకాలంలో ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో రెండు గుడిసెల పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఘటనలో ఎటువంటి ప్రాణాపాయం లేకపోవడంతో అందరై ఊపిరి పీల్చుకున్నారు.

# వరల్డ్ కప్‌కు రాయుడు సెలక్ట్ అవ్వడం కోహ్లీకి ఇష్టం లేదు

## ఉతప్ప సంచలన ఆరోపణలు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ ఆటగాడు రాబిన్ ఉతప్ప సంచలన ఆరోపణలతో మరోసారి వార్తల్లో నిలిచాడు. ముఖ్యంగా కోహ్లీని టార్గెట్ చేస్తూ అతను చేస్తున్న వ్యాఖ్యలు పెద్ద దుమారమే లేపుతున్నాయి. ఇటీవలే యువరాజ్ సింగ్ క్రికెట్ కెరీర్ కు రిటైర్మెంట్ ప్రకటించడానికి కోహ్లీనే కారణమని చెప్పిన ఉతప్ప.. తాజాగా భారత మాజీ బ్యాటర్ అంబటి రాయుడు 2019 వన్డే వరల్డ్ కప్ కు ఎంపిక కాకపోవడానికి కోహ్లీనే నిందించాడు.

లల్లన్‌టాప్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలోఉతప్ప మాట్లాడుతూ..“ఆటగాళ్లను ఎంపిక చేయడానికి కెప్టెన్ పాత్ర ఉంటుంది. ఈ విషయాన్ని నేను కూడా అంగీకరిస్తున్నాను. అయితే కోహ్లీ తన వ్యక్తిగతంగా రాయుడిని టార్గెట్ చేశాడు. 2019 వన్డే వరల్డ్ కప్ భారత జట్టుకు కోహ్లీ కెప్టెన్సీ చేస్తున్నాడు. కోహ్లీకి ఇష్టం లేకపోతే ఎవరూ జట్టులోకి రావడానికి వీలు లేదు. అంబటి రాయుడు విషయంలోనూ దే జరిగింది. అంబటి రాయుడు అంటే కోహ్లీకి నచ్చేది కాదు. ఈ కారణంగానే 2019 వన్డే ప్రపంచ కప్ భారత జట్టు నుంచి రాయుడిని ఎంపిక చేయలేదు”.

అని ఈ మాజీ క్రికెటర్ అన్నాడు. 2019 వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియాతో మ్యాచ్ లో శిఖర్ ధావన్ గాయపడినప్పుడు అతని స్థానంలో అంబటి రాయుడిని జట్టులోకి తీసుకుంటారని భావించినా అది జరగలేదు. ధావన్ స్థానంలో ఆల్‌రౌండర్ విజయ్ శంకర్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. విజయ్ శంకర్ ఎంపిక అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. భారత క్రికెట్ ఫ్యాన్స్ తో పాటు దిగ్గజ క్రికెటర్లు సెలక్షన్ కమిటీ చీఫ్ ఎంఎస్‌కే ప్రసాద్ పై నెటిజన్స్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కానీ ఇప్పుడు రాయుడును తప్పించడంలో కోహ్లీ పాత్ర ఉందని ఉతప్ప చెప్పడంతో ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# బిగ్ బాష్ లీగ్‌లో జొకోవిచ్ సర్ ప్రైజ్.. స్టోయినిస్ పవర్ హిట్టింగ్‌కు ఫిదా



**హైదరాబాద్ పెన్ పవర్:** సాధారణంగా టెన్నిస్ క్రికెటర్లకు క్రికెట్ తెలియదు. ఒకవేళ తెలిసినా క్రికెట్ మ్యాచ్ చూసేందుకు ఆసక్తి చూపించరు. కానీ నోవాక్ జొకోవిచ్ మాత్రం చాలా డిఫరెంట్. స్టార్ టెన్నిస్ ప్లేయర్ అయినప్పటికీ ఎంతో సింపుల్ గా క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వచ్చాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ లీగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆదివారం (జనవరి 12) మెల్‌బోర్న్ రెనెగేడ్స్, మెల్‌బోర్న్ స్టార్స్‌కు మధ్య జరిగిన మ్యాచ్ లో మాజీ వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ జొకోవిచ్ కనిపించి సర్ ప్రైజ్ చేశాడు.

ఈ మ్యాచ్ లో జొకోవిచ్ ఇచ్చిన రియాక్షన్ వైరల్ అవుతుంది. ఇన్నింగ్స్ 8 వ ఓవర్ లో మూడో బంతిని టామ్ రోజర్స్ మార్కస్ స్టోయినిస్ కు ఓవర్ పిచ్ బాల్ వేశాడు. ఈ బంతిని స్టోయినిస్ లాంగ్ ఆన్ దిశగా భారీ షాట్ ఆడాడు. గాల్లోకి ఎంతో పైకి లేచిన బంతిని బౌండరీ వద్ద కేన్ రిచర్డ్సన్ కదలకుండా క్యాచ్ పట్టేశాడు. ఈ క్యాచ్ కు జొకోవిచ్ షాక్ కు గురయ్యాడు. ఆశ్చర్యంగా చూస్తూ కళ్ళు పెద్దవి చేస్తూ చూశాడు. క్యాచ్ పట్టగానే ఒక్కసారిగా కెమెరాలన్నీ జొకోవిచ్ వైపు చూపించారు. కామెంటేటర్స్ సైతం జొకోవిచ్ షాక్ అయ్యాడు అని చెప్పడం విశేషం.

ఈ మ్యాచ్ లో 42 పరుగులతో మెల్‌బోర్న్ రెనెగేడ్స్ పై, మెల్‌బోర్న్ స్టార్స్ 42 పరుగుల తేడాతో ఘన విజయం సాధించారు. ప్రస్తుతం జొకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆడడానికి మెల్ బోర్న్ చేరుకున్నాడు. సోమవారం అతని మ్యాచ్ ప్రారంభం కానుండగా ఒక రోజు ముందు ఆదివారం సరదాగా మ్యాచ్ చూడడానికి గ్రౌండ్ కు వచ్చాడు. కెరీర్ లో ఇప్పటివరకు 24 గ్రాండ్ స్లామ్స్ గెలిచి అత్యధిక టైటిల్స్ గెలుచుకున్న ఆటగాళ్లలో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. 25 వ గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని ఆరాటపడుతున్నాడు. గత ఏడాది ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్.. జొకోవిచ్ తో సరదాగా టెన్నిస్ మ్యాచ్ ఆడి సందడి చేశాడు.

# బవుమాకు కెప్టెన్సీ.. ఛాంపియన్స్ ట్రోఫీకి సౌతాఫ్రికా జట్టు ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ఆస్ట్రేలియా స్క్వాడ్ ను ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన ప్రిలిమినరీ స్క్వాడ్ ను సోమవారం (జనవరి 13) అనౌన్స్ చేశారు. టెంబా బవుమా జట్టుకు కెప్టెన్సీ చేయనున్నాడు. పేసర్లు అన్రిచ్ నార్త్జే, లుంగి ఎన్‌గిడి జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చారు. ఇటీవలే పాకిస్థాన్‌తో వన్డేల్లో అరంగేట్రం చేసిన 19 ఏళ్ళ లెఫ్టార్మ్ పేసర్ క్వేనా మఫాకాకు చోటు దక్కలేదు. ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్, ఓపెనర్ టోనీ డి జోర్జి, వికెట్ కీపర్-బ్యాటర్ ర్యాన్ రికెల్టన్ తొలిసారి ఐసీసీ టోర్నీ ఆడనున్నారు.

**దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్**

ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లతో పాటు దక్షిణాఫ్రికా గ్రూప్-బిలో ఉంది. ఫిబ్రవరి 21న ఆఫ్ఘనిస్థాన్‌తో టోర్నీ ప్రారంభిస్తుంది. కరాచీలోని నేషనల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఫిబ్రవరి 25 న ఆస్ట్రేలియాతో.. మార్చి 1 న ఇంగ్లాండ్ తో మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సౌతాఫ్రికా పాకిస్థాన్ వేదికగా ట్రై-సిరీస్ ఆడనుంది. ఫిబ్రవరి 10 న న్యూజిలాండ్.. ఫిబ్రవరి 12న పాకిస్తాన్‌లతో తలపడుతుంది. ముక్కోణపు సిరీస్ ఫైనల్ ఫిబ్రవరి 14న జరగనుంది.

**దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జట్టు:**
టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మర్క్రామ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎన్గిడి, అన్రిచ్ నోర్జే, కగిసో రబడ, ర్యాన్ రికెల్టన్, తబ్రైజ్ షమ్సీ, ట్రిస్టన్ స్టబ్స్, వాండెర్ డస్సెన్

# స్టార్ హీరోయిన్‌కు ఇదే చిట్ట చివరి ఛాన్స్







ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయకంగా ఉంది

కొన్నేళ్ల పాటు టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా కెరీర్ ని సాగించింది పూజా హెగ్డే. టాలీవుడ్ అగ్ర హీరోలందరి సరసనా నటించింది. ప్రభాస్, చరణ్, ఎన్టీఆర్, మహేష్, నాగచైతన్య, అఖిల్ సహా టాప్ హీరోలు అవకాశాలిచ్చి ఎంకరేజ్ చేసారు. అయితే అనూహ్యంగా తన కెరీర్ డౌన్ ఫాల్ మొదలైంది. టాలీవుడ్ లో కొన్ని అవకాశాలు వచ్చినట్టే వచ్చి ముఖం చాటేసాయి. అదే సమయంలో పూజా తన స్టాఫ్ కి జీతభత్యాలు విలాసాల పేరుతో నిర్మాతల నుంచి భారీగా డబ్బు డిమాండ్ చేస్తోందని విమర్శలు వెల్లువెత్తాయి. కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి పూజా అనూహ్యంగా ఎగ్జిట్ అయింది. కోలీవుడ్ లోను అగ్ర హీరోలు అవకాశాలిచ్చినా కానీ సరైన విజయం దక్కక రేసులో వెనకబడిపోయింది. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రమే నటిస్తోంది. అక్కడ కూడా అరకొర అవకాశాలే. రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహించిన %-%దేవా%-%లో పూజాకు అవకాశం దక్కింది. ఇందులో షాహిద్ కపూర్ లాంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం లభించింది. కానీ ఇది కూడా తనకు అంతగా కలిసిరాదని అర్థమైపోతోంది.ఇందులో షాహిద్ డామినేషన్ ముందు ఏదీ నిలబడటం లేదు. ఇతర నటీనటులు అస్సలు కనిపించడం లేదు. అతడు రౌడీ పోలీస్ పాత్రలో ఇరగదీస్తున్నాడు. షాహిద్ గెటప్, డ్యాన్సులు, యాక్షన్, మాసిజం ప్రతిదీ విజువల్ గా హైలైట్ కావడంతో పూజా హెగ్డే అంతగా హైలైట్ కాలేదు. టోన్ డౌన్ గా చూపించడం చూస్తుంటే, ఈసారి కూడా తనకు గుర్తింపు దక్కడం కష్టమనే తేలిపోయింది. ఇటీవల భాసద్ మచ్చా అనే పాటను విడుదల చేశారు. దీనిలో షాహిద్ ఎనర్జిటిక్ స్టెప్పుల ముందు ఇంకేదీ నిలబడలేదు. అతడు బేసిగ్గానే అద్భుతమైన డ్యాన్సర్ కావడంతో ఇతర పాత్రలు హైలైట్ గా కనిపించడం లేదు. పూజా పాత్రను పూర్తిగా హైడ్ చేసినట్టుగా కనిపిస్తోంది. భారీ యాక్షన్ చిత్రం దేవా విజయం సాధిస్తే, అది పూజాకు మరో అవకాశం ఇస్తుంది. లేదంటే ఇదే చిట్టిచివరి అవకాశంగా భావించాల్సి ఉంటుంది.

ఆకాంక్ష పూరి స్టైల్ జర్నీ స్ఫూర్తిదాయకంగా ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com